



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం 25-5-2025 పేజీలు: 14

# ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


### యోగా డే సక్సెస్‌కు పారిశ్రామికవేత్తల

# సహకారం అవసరం

### మంత్రులు డోలా, అనిత



**విశాఖపట్నం, మే 24, మేజర్ న్యూస్:** విశాఖ వేదికగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల విజయవంతానికి జిల్లాలోని పారిశ్రామిక వేత్తల సహకారం చాలా అవసరమని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశం అనంతరం ఉమ్మడి జిల్లాలోని పారిశ్రామిక వేత్తలతో మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ తో కలిసి వీసీ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కార్యక్రమ నిర్వహణలో వారి పాత్ర, తీసుకోవాల్సిన చర్యలు, అందించాల్సిన సహకారం గురించి ముందుగా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు. ఆయా కంపెనీల పరిధిలో పని చేసే ఉద్యోగులకు, కార్మికులకు నెల రోజుల పాటు యోగా శిక్షణ అందించాలని, జూన్ 21వ తేదీన జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రోజుల్లోగా ఉద్యోగుల వివరాలతో కూడిన నివేదికలు అందజేయాలని చెప్పారు. ఈ క్రమంలో స్పందించిన మంత్రులు (తరువాయి 2వ పేజీలో)




# ఎఫ్ఐఆర్‌లో నిర్లక్ష్యం..!!

- పోలీసుల అలసత్వంతో పెరుగుతున్న పెండింగ్ కేసులు
- మూడేళ్లు, నాలుగేళ్ల కేసులు హత్య కేసులుగా మారడంపై పోలీసుల తీరు తేటతెల్లం
- పెండింగ్ కేసులపై శ్రద్ధ చూపని వైనం
- ఒక్కొక్క పోలీస్ స్టేషన్లో ఎన్నో మిస్సింగ్ కేసులు
- సీపీ దృష్టి పెట్టేవరకు మేల్కొని పోలీసులు

**(మేజర్ న్యూస్, విశాఖ క్రైం)**

నేరాల నియంత్రణలో నిత్యం బిజీగా ఉన్న పోలీసులకు మిస్సింగ్ కేసులు సవాల్ విసురుతున్నాయి. మిస్సింగ్ కేసులు పోలీసులను తలలు పట్టుకునేలా చేస్తున్నాయి. ఆ కేసులు మిస్టరీగానే మిగిలి పోతున్నాయి. ఏటా నమోదయ్యే మిస్సింగ్ కేసుల్లో దాదాపు 85 శాతం కేసులు ట్రేస్ అవుతున్నా.. 15 శాతం కేసులు తేలకుండానే పోతున్నాయి. గతంలో నమోదైన మిస్సింగ్ కేసులు ఇంకా ట్రేస్ అవుట్ కాలేదనే తెలుస్తోంది. ఇందులో మిస్సయిన చాలామంది మైనర్ల ఆచూకీ లభించలేదని సమాచారం. మిస్సింగ్ కేసుల్లో పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తుండడం వల్ల చాలా వరకు పెండింగ్ కేసులుగా మిగిలిపోతున్నాయి. విశాఖలో తాజాగా రెండు కేసును మర్డర్ కేసులుగా విశాఖ పోలీసులు నిర్ధారణ చేయడం జరిగింది. మూడేళ్ళ, నాలుగేళ్ళ క్రితం మిస్సింగ్ కేసులు ఇప్పుడు హత్య కేసులు మారడం పై సిఐ ల నిర్లక్ష్యం తేటతెల్లం అవుతుంది. మిస్సింగ్ కేసులను పట్టించుకోకుండా వదిలేయడం వల్ల అవి పెండింగ్ కేసులుగా మిగులుతూ ఉన్నాయి. పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వల్ల ఈ కేసులో నీరు గారి పోతున్నాయి. మిస్సింగ్ కేసులను పట్టించుకోని అధికారులపై ఇప్పుడు వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ విచిత్రమైన సంస్కృతి మన విశాఖ కమిషరేట్ అధికారుల్లోనే ఉందనే మరోపక్క ప్రచారం కూడా జరుగుతుంది. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో లో హత్య జరిగిన ముద్దాయిలను పట్టుకోలేదనే విమర్శలు వచ్చాయి. సీపీ సీరియస్‌తో ఆ కేసులో స్పెషల్ టీమ్ ఎట్టకేలకు పురోగతి సాదించింది. నిన్న మహిళ మిస్సింగ్ కేసులో మూడేళ్ళ తర్వాత మర్డర్ గా తేల్చారు. మృతురాలు కుటుంబ సభ్యులు మొదటిసారిగా ఫిర్యాదు చేసినప్పుడు ఎటువంటి ఆధారాలు దొరకలేదని ఈ కేసును క్లోజ్ చేశారు. చివరకు మళ్లీ మూడేళ్ల తర్వాత మృతురాలి కుమార్తె సీపీని ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో మళ్లీ విచారణ ప్రారంభమైంది. పది రోజుల్లో నాలుగేళ్ల నాటి మిస్సింగ్ కేసును హత్య కేసుగా నిర్ధారించారు. ఒకసారి ఏదైనా కేసు విషయం మై పోలీసులకు ఫిర్యాదు (తరువాయి 2వ పేజీలో)



# టీడీపీలో ఆధిపత్య పోరు

- ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేలు
- ఎవరి కార్యక్రమాలు వారివే
- రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సైతం భరత్‌పై అసంతృప్తి
- పల్లాపై ఇంచార్జ్‌లు గుర్రు
- చినబాబు దృష్టికి పంచాయతీ?

**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

అధికారం చేపట్టి ఏడాది కాకముందే తెలుగుదేశం పార్టీలో అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి. జిల్లాపై పట్టు కోసం తెలుగు తమ్ముళ్ల కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. ప్రధానంగా విశాఖ ఎంపీ భరత్ వ్యవహార శైలిపై ఎమ్మెల్యేలు రగిలిపోతున్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో తమకు ప్రాధాన్యత ఇవ్వకుండా పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ క్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు రెండు వర్గాలుగా గ్రూపు రాజకీయాలకు తెరలేపుతున్నారు. పార్టీ కార్యక్రమాలను సైతం ఎవరికి వారు నిర్వహించుకోవడమే వీరి మధ్య విభేదాలకు నిదర్శనంగా కనిపిస్తోంది. ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాలకు సైతం ఎంపీ భరత్ కనిపించడం లేదు. కీలకమైన డిప్యూటీ మేయర్ అవిశ్వాస సమయంలో రెండు రోజులు హాజరుకాలేదు. జిల్లా అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి నారాయణ నిర్వహించిన సమావేశానికి డుమ్మా కొట్టారు. ఎమ్మెల్యేలు, ఎంపీకి పొసగకపోవడం కారణంగానే ఎంపీ పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారన్న చర్చ జరుగుతోంది. మరోవైపు ఎమ్మెల్యేలపై ఇంచార్జ్‌లు గుర్రుగా ఉన్నారు. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట తమకు ప్రాధాన్యత కల్పించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పార్టీ అధినాయకులను మొరపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ.. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే లదే పూర్తి అధికారమని ఇటీవల వీఎంఆర్‌డీఏలో జరిగిన సమావేశంలో రాష్ట్ర (తరువాయి 2వ పేజీలో)

### ఘనంగా అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం



**విశాఖపట్నం, మే 24, మేజర్ న్యూస్:** జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లల కోసం అందుబాటులో ఉన్న న్యాయ సేవలు, న్యాయ సహకారం గురించి (తరువాయి 2వ పేజీలో)

### రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియకు

# స్టాఫ్‌వేర్ అభివృద్ధి

### ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని



**విశాఖపట్నం, మే 24, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు గాను ఎన్నికల నియమ నిబంధనలను ప్రకారం సాఫ్ట్వేర్ ను అభివృద్ధిచేసే దిశగా ప్రణాళికలు చేపడుతున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పేర్కొన్నారు. శనివారం ఆమె జీవీఎంసీ అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికలలో , ఓటర్ల నమోదు,ఓటర్ల లిస్ట్ తయారీ, సంబంధిత పోలింగ్ స్టేషన్లు, పోటీ చేయు అభ్యర్థుల వివరాలు,నామినేషన్ల జాబితా, ఎన్నికలకు సంబంధించిన తదితర ప్రక్రియలను సులభతరం చేసేందుకు గాను ఆన్లైన్ సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయడం జరుగుచున్నదని, అందుకు సంబంధించిన వివరాలతో కూడిన సాఫ్ట్వేర్ అప్లికేషనును (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## ఎఫ్ఐఆర్‌లో నిర్లక్ష్యం ..!!

చేసిన తర్వాత కొందరు పోలీసులు ఆ కేసును సీరియస్ గా తీసుకోవడం లేదు. దీంతో బాధితులు మళ్లీమళ్లీ పోలీస్ స్టేషన్ చుట్టూ తమకు న్యాయం చేయాలంటూ తిరగవలసి వస్తుంది.

### విశాఖ పోలీసుల పనితీరుపై విమర్శలు..

విశాఖ పోలీసుల పనితీరుపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. కొన్ని కేసులను గంటల వ్యవధిలోనే చేదించే రికార్డు సొంతం చేసుకున్న విశాఖ పోలీసులు మరికొన్ని కేసులలో అలసత్వం ప్రదర్శిస్తూ ఆ కేసులను నీరుగారుస్తున్నారు. సంవత్సరాల తరబడి ఆ కేసులు పెండింగ్లో ఉండవలసి వస్తుంది. ఆ కేసులో నమోదు చేసిన అధికారులు బదిలీ అవ్వవలసి వస్తున్నప్పటికీ కూడా ఆ కేసులు అలాగే ఉండిపోతున్నాయి. కొన్ని కేసుల విషయంలో పోలీసులు సీరియస్ గా స్పందించడం లేదని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఎన్నో సంఘటనలు విశాఖలో చోటు చేసుకున్నాయి. పోలీస్ కమిషనర్ కేసులు విషయంలో సీరియస్ గా ఉన్నప్పటికీ కింద స్థాయి అధికారులు మాత్రం అసలు పట్టించుకోవడం లేదు. సిపి ఆదేశాలను భేఖాతర్ చేస్తూ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

### పోలీసుల ఇష్టారాజ్యం..

లా అండ్ ఆర్డర్ పై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో స్టేషన్ అధికారుల ఇష్టారాజ్యంగా మారింది. పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొన్ని షాపుల నుంచి నెల మామూలు వసూలు చేస్తుండటం జరుగుతుంది. కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ రైటర్, ఎస్సై, సిఐ స్థాయి అధికారులు ముడుపులకు అలవాటు పడి కొన్ని కేసులు విషయంలో లాలూచీ పడుతున్నారు. నగరంలోని కొన్ని కీలక పోలీస్ స్టేషన్ల పై అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న అవినీతి గురించి సిపి దృష్టికి వెళ్లినప్పటికీ కూడా ఆయన పెద్దగా స్పందించడం లేదని విమర్శలు ఉన్నాయి. సిపి కొత్తగా వచ్చిన సమయంలో మాత్రం తన మార్కు పాలన చూపించు విధులలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేవారు. కానీ ఇప్పుడు సిపి కొందరు అధికారులపై మెతకవైఖరి ప్రదర్శిస్తూ వారిపట్ల సానుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో కొందరు పోలీసు అధికారులు సిపి అండ చూసుకొని రెచ్చిపోతున్నారు. తమకు ముడుపులు వచ్చే కేసులను మాత్రమే చూస్తున్నారు. ఈ కారణంగా చాలా కేసులు పురోగతి లేకుండా పెండింగ్ కేసులుగా మిగిలిపోతున్నాయి.

### కీలక పోస్టింగుల కోసం ప్రదక్షిణలు..

విశాఖ నగరంలోని కొన్ని పోలీస్ స్టేషన్లలో పోస్టింగులు కోసం చాలామంది పోలీసు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఖరీదైన పోస్టింగ్ కావాలి..విలువైన కేసులు కావాలి..పెండింగ్ ఉన్న కేసుల పై మాత్రం కనీసం శ్రద్ధ లేకపోవడంతో ఈ అధికారుల పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక రాజకీయ నేతల చుట్టూ తమకు ఆదాయం వచ్చే పోలీస్ స్టేషన్లో పోస్టింగ్ కోసం ప్రదక్షిణలు చేస్తూ ఉన్నారు. ఇటువంటి పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులకు భారీగా ముడుపులు వస్తూ ఉంటాయి. కొందరు అక్రమ సంపాదనతో భారీగా ఆస్తులు కూడబెట్టారు. అక్కడి నుంచి బదిలీ అయ్యేందుకు ఏ అధికారి కూడా ఇష్టపడటం లేదు. ఒకవేళ బదిలీ అయినా రాజకీయనేతల అండదండలతో తమ పోస్టింగులను కాపాడుకుంటున్నారు. కీలక పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులు విలువైన కేసులు పట్ల ఆసక్తి చూపుతున్నారు. కొన్ని కేసులను మైనర్ కేసులను పక్కన పెట్టేస్తున్నారు. ఈ విధంగా చాలా మిస్సింగ్ కేసులు పెండింగ్లో ఉండిపోయాయి.

### పెరుగుతున్న మిస్సింగ్ కేసులు..

ఒక్కొక్క స్టేషన్ పరిధి లో మిస్సింగ్ కేసులు కోకొల్లలుగా ఉన్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం నమోదైన మిస్సింగ్ కేసులు ఇప్పటికి కూడా ఎటువంటి పురోగతి లేకుండా ఉన్నాయి. కొంతమంది ఆచూకీ తెలుసుకున్నప్పటికీ.. మేజర్లు, చట్టాలు, హక్కులు పేరుతో పోలీసులకు కూడా చుక్కలు చూపించిన సంఘటనలు ఉన్నాయి. ఇటువంటి కేసుల్లో అదృశ్యమైన వారి ఆచూకీని పోలీసులు గుర్తించడం మినహా వారిని కుటుంబ సభ్యులకు అప్పగించడం కూడా ఒక పెద్ద సమస్యగా మారుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మిస్సింగ్ కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయి. గత ఐదేళ్లలో ప్రతి ఏటా 50 నుంచి 186 కేసులు వరకు రాగా.. ఈ ఏడాది నాలుగు నెలల్లోనే 175 కేసులు నమోదవడం విశాఖ పరిస్థితికి అద్దం పడుతోంది. జనవరిలో 37, ఫిబ్రవరిలో 49, మార్చిలో 43, ఏప్రిల్లో 46 మంది అదృశ్యమయ్యారు. వీరిలో 133 మంది ఆచూకీని పోలీసులు గుర్తించారు. వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంకా 42 మంది ఆచూకీ తెలియరాలేదు. దీంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. వీరు ప్రేమ, ఇతర కారణాలతో కావాలనే వెళ్లిపోయారా? లేదా ఏదైనా దురదృష్ట సంఘటన జరిగిందా? అన్నది తెలియాల్సి ఉంది.

### ఎక్కువగా నమోదు అవుతున్న కేసులు ఇవే..

అదృశ్యం కేసుల్లో 16-35 ఏళ్ల వయస్కులవే ఎక్కువ ఉంటున్నాయి. వీరిలోనూ బాలికలు, మహిళలు ఎక్కువ. కుటుంబ విభేదాలు లేదా పెద్దల భయంతోనే చాలామంది మాయమవుతున్నారు. యుక్త, మధ్య వయస్కుల అదృశ్యం ఘటనలకు ఎక్కువగా ప్రేమ, వివాహేతర సంబంధాలు కారణమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైనవారి పట్ల ఆకర్షితులై కొందరు గడప దాటుతున్నారు. పరీక్షల్లో మార్కులు సరిగా రాలేదనే కారణంతో చిన్నారులు మాయమవుతుంటే.. ఆర్థిక ఇబ్బందులతో పలువురు మధ్య వయస్కులు ఇళ్ల నుంచి వెళ్లిపోతున్నారు. వృద్ధుల అదృశ్యానికి పిల్లలు తమను సరిగా చూడటం లేదనేదే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మతిస్థిమితం సరిగా లేకపోవడమూ మరో కారణంగా ఉంది. పలు కారణాలతో చాలామంది ఇల్లు వదిలి వెళ్ళిపోతున్నారు. ఇటువంటి కేసులే ఎక్కువగా పోలీస్ స్టేషన్లలో నమోదు అవుతున్నాయి.

## స్టాఫ్‌వేర్ అభివృద్ధి

వివరించి వాటిపై మరిన్ని అవగాహనపరమైన సలహాలను, సూచనలను తీసుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికల నిర్వహణ నుండి తీసుకునేందుకుగాను ఈ సమావేశం ముందుగా జీవీఎంసీ లో ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అందుకు సంబంధించిన సాఫ్ట్వేర్ ఆన్లైన్ అప్లికేషన్ లో ఎన్నికలు నిర్వహించు ఎలక్షన్ కమిషనర్, సిడిఎంఏ, కమిషనర్లు,అధికారులు , సిబ్బంది , ఓటర్ పోర్టల్ , పోటీచేయు అభ్యర్థుల పోర్టల్, యొక్క లాగిన్ , వినియోగించు ప్రక్రియ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు.ఈ సాఫ్ట్వేర్ నందు 1200 మందికి ఒక పోలింగ్ స్టేషన్ తయారీ , వివరాలు, రూట్ మ్యాప్ కేటాయింపు, ఓటర్ లిస్ట్ తయారీ, ఓటరు , పోటీచేయు అభ్యర్థులు స్వయంగా తన పేరును తెలుసుకోవచ్చుని, ఓటర్ డోర్ నెంబర్ సవరణ, ఓటర్ వేకెన్సీ, చనిపోయిన,డిస్ క్వాలిఫై వివరాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు , పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోటీ చేయు అభ్యర్థులు పేర్లు, రిజర్వేషన్లు, ఎన్నికల గుర్తులు కేటాయింపు తదితర ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ వివరాలు చాలా సులభతరం చేసేందుకు గానూ ,ఈ సాఫ్ట్వేర్ అభివృద్ధి వలన ఎన్నికల నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సమయం వృధా కాకుండా అన్ని వివరాలను వెంటనే సులభంగా లభించే విధంగా ఈ వెబ్సైటు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయడం జరుచున్నదన్నారు. ఇందుకు సంబంధించి సలహాలను, సూచనలను అధికారులను అడిగి తెలుసుకుని , సాఫ్ట్వేర్ అభివృద్ధి జరిగి ప్రవేశపెట్టిన తర్వాత ఎన్నికల నిర్వహణను సంబంధిత కార్పొరేషన్లు,మున్సిపాలిటీలు, పంచాయతీలు సులభంగా జరుపుకోవచ్చునని ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలియజేశారు. అనంతరం సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ కు సంబంధించిన అప్లికేషన్ పూర్తి వివరాలను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్షన్ ఆఫీసర్ కే.ఎన్. కుమార్ పిపిటి ద్వారా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ, అందరు జోనల్ కమిషనర్లు, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి రామ్మోహన్రావు, అందరు ఏసీపీలు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం

ప్రజలకు, తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ స్టేషన్లకు అనుసంధానమై ఉన్న పారా లీగల్ వాలంటీర్ ద్వారా తప్పిపోయిన పిల్లలకు సంబంధించిన అవసరమైన న్యాయ సహాయము, సలహాలు పొందవచ్చునన్నారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సంబంధిత శాఖలు స్వచ్ఛంద సంస్థలతో సహా, వివిధ భాగస్వాములు మధ్య సమర్థవంతమైన సమన్వయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.తప్పిపోయిన పిల్లల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఎన్జీవోలను ఈ ప్రక్రియలో క్రియాశీలంగా భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు . తప్పిపోయిన లేదా ఆచూకీ తెలియని పిల్లలకు, అలాగే వారి తల్లిదండ్రులకు సంపూర్ణ న్యాయ సహాయాన్ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఉచితంగా అందజేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఒకటవ స్పెషల్ మెజిస్ట్రేట్ రామచంద్రరావు, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (క్రైమ్)డి లక్ష్మణరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో అధిప్యత పోరు

అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెల్చి చెప్పడంతో ఇంచార్జ్లు అలకబూనినట్లు సమాచారం.

### సీనియర్లకు చెక్..!

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత టీడీపీలో సీనియర్ల పెత్తనానికి ఆ పార్టీ అధినాయకత్వం చెక్ పెట్టింది. గతంలో మంత్రిగా పనిచేసిన వారిని పక్కన పెట్టింది. జిల్లాలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకునే విషయంలో కూడా పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కనీసం మద్యం, ఇసుక వ్యవహారాల్లోనే కాకుండా అధికారుల బదిలీలు, కీలక క్రాంటాక్టుల అంశాల్లో కూడా వీరి మాట చెల్ల లేదు. దీంతో గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబులు కొంత అసంతృప్తితో ఉన్నారు. 2014%-%2019 మధ్య జిల్లాలో మంత్రిగా చక్రం తిప్పిన గంటా శ్రీనివాసరావు ఇపుడు సైలెంట్ అయిపోయారు. ఆయన కేవలం భీమిలి నియోజకవర్గానికే పరిమితమైపోయారు. 2024లో ఎన్నికల్లో ఆయన గెలిచిన వెంటనే అన్ని శాఖల అధికారులు తమ పోస్టింగ్ల కోసం గంటా ఇంటి ముందు క్యూ కట్టారు. కానీ టీడీపీ అధినాయత్వం మాత్రం అధికారుల బదిలీల విషయంలో ఎవరూ తలదూర్చవద్దని ఖరాఖండిగా చెప్పేసింది. దీనిపై గంటా తీవ్ర అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. తన నియోజకవర్గంలో ఫిల్మ్ సొసైటీ క్లబ్ భూముల వ్యవహారంలో కూడా గంటాకు తెలియకుండా బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మంత్రికి లేఖ ఇవ్వడం పట్ల గంటా జీవీఎంసీ వద్ద బహిరంగంగానే తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విష్ణుకుమార్‌రాజుపై రుసరుసలాడారు. అలాగే విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకష్ణబాబు కూడా 2009 ఎన్నికల నుంచి వరుసగా జరిగిన నాలుగు ఎన్నికల్లో విజయం సాధిస్తూ వచ్చారు. 2019 వరకు ఆయన మద్యం సిండికెట్‌లో కీలకంగా వ్యవహరించారన్న టాక్ ఉండేది. కానీ ఈ దఫా మాత్రం మద్యం విషయంలో దూరంగా ఉన్నారు. నియోజకవర్గంలో కార్పొరేటర్ల పెత్తనం పెచ్చుమీరిపోతున్నా.. పట్టించుకోవడం లేదు. అలాగే గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇచ్చినప్పటికీ.. స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అధికారం లేదన్నది బహిరంగ రహస్యమే. పేరుకు ఆయన అధ్యక్షుడైనప్పటికీ.. కనీసం విశాఖ జిల్లాలో కూడా ఆ స్థాయిలో ప్రాధాన్యత దక్కడం లేదని పార్టీ వర్గాల్లోనే టాక్ వినిపిస్తోంది. విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు విషయంలో కూడా అందరి మాదిరిగానే ఉండడంతో ఆయన కూడా ఆ ప్రాంతానికే పరిమితమై పనిచేసుకుంటున్నారు.

### ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేలు

అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా జిల్లాలో తగిన ప్రాధాన్యత దక్కడం లేదని అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యేలకు విశాఖ ఎంపీ భరత్ వ్యవహార శైలి మింగుడుపడడం లేదు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎంపీ హవా స్పష్టంగా కనిపిస్తోంది. కొద్ది కాలం క్రితం జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు స్టీల్‌ప్లాంట్, పోర్టు, ఇలా ఇతర శాఖల అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించారు. నగరంలో జరుగుతున్న కీలక సదస్సుల్లోను అంతా తానై నడిపిస్తున్నారు. సీనియర్లను సైతం పక్కనపెట్టి వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా జిల్లాపై పెత్తనం చెలాయించే ప్రయత్నం చేస్తున్నాడని ఎమ్మెల్యేలు లోలోపల రగిలిపోతున్నారు. ఎంపీ భరత్ తీరుపై పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నాయి. పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కూడా కొన్ని సందర్భాల్లో ఎంపీ తీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. దీంతో ఎంపీ భరత్ కార్యక్రమాలకు ఎమ్మెల్యేలు కొంత దూరంగా ఉంటున్నారు. వీరి పంచాయతీ రాష్ట్ర మంత్రి చినబాబు లోకేష్ దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఇప్పటికే ఒకసారి వీరి వ్యవహార శైలిపై లోకేష్ సీరియస్ అయ్యారు. అందరూ సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు చేయాలని హితవుపలికారు. కొద్ది రోజులు కలిసినట్టు కలిసే మళ్లీ ఎవరికి వారు విడిపోయారు. ఎవరికి వారు కార్యక్రమాలు చేసుకుంటుండడంతో వీరి మధ్య విభేదాలు సమసిపోలేదన్న విషయం స్పష్టమవుతోంది. జిల్లాపై పెత్తనం చెలాయించడానికి ఎంపీ, ఎమ్మెల్యేలు పోటీ పడుతుండడంగా పార్టీ శ్రేణులు మాత్రం వీరి మధ్య నలిగిపోతున్నారు. ఎవరి కార్యక్రమాలకు హాజరుకావాలో తెలియక తలలుపట్టుకుంటున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే టీడీపీలో ఈ అంతర్గత విభేదాలు ప్రత్యర్థి పార్టీకి వరంగా మారే అవకాశం ఉందని పార్టీ కేడర్ ఆందోళన చెందుతోంది.

## సహకారం అవసరం

కార్యక్రమ నిర్వహణలో పారిశ్రామిక వేత్తలు కీలక పాత్ర వహించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ మహత్తర క్రతువులో భాగస్వామ్యం కావటం ద్వారా ఒక వైపు కార్యక్రమ విజయవంతానికి కృషి చేయొచ్చని, మరొక వైపు ఉద్యోగుల, కార్మికుల ఆరోగ్యానికి కూడా చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా, బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని, వారందరికీ సర్టిఫికేట్లు అందజేస్తామని, ఉచితంగా మ్యాట్లు, టీషర్టులు కూడా అందజేస్తామని పారిశ్రామికవేత్తులు అడిగిన ప్రశ్నకు బదులుగా చెప్పారు. ఇదొక గౌరవంగా భావించి పారిశ్రామిక వేత్తలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు వేపాడ చిరంజీవి రావు, గణబాబు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు ఛైర్మన్ సీతారామరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డీసీపీ అజిత పాల్గొన్నారు.




## అచ్యుతాపురంలో ప్రారంభమైన మెగా క్లీనింగ్ డ్రైవ్



**అచ్యుతాపురం, మే 24, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మెగా క్లీనింగ్ డ్రైవ్ శనివారం ఉదయం ప్రారంభం అయింది. దీనిలో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాహనాల నుంచి ఖాళీ వాటర్ బాటిల్స్, ప్యాకెట్స్ బయట వెయ్య వద్దన్నారు. 300 మంది వాలంటీర్లు ఈ డ్రైవ్లో జనసేన టిడిపి బిజెపి లారసకంపెనీ యాజమాన్యం పాల్గొన్నారు.

## తోటాడ కాలువలో పూడికతీత పనులు



**మునగపాక, మే 25, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ, గవర్ల అనకాపల్లి,మూలపేటచెరువులు,కాలువలు వలన ముంపు కు గ్రామాలు గాని,ఆయకట్టు భూములు కాని ముంపు కు గురి కాకుండా,ఇంకా ఆయా వాటర్ బాడీ స్ కు ఇరు వైపులా ఉండే గట్లు ను వాటిని అనుకోని ఉన్న సాగుదారులు అక్రమించుకొని చెట్లు నాటడం వలన అవి మరలా నీటి ప్రవాహానికి అడ్డం పడి,గట్లు కు గండి పడడం వంటి విపత్తు లనుండి, పొలాలను సంరక్షించాలన్న సదుద్దేశ్యం తో,నియోజకవర్గం లో ఉన్న సాగునీటి సంఘాల తో స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు.దాని ఫలితం గా గత 10 రోజులనుండీ.. అనకాపల్లి అవకాలువ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసి నాయుడుఆధ్వర్యంలో అనకాపల్లి ఆవ ఖండం నుండి మునగపాక వరకూ ఉన్న కాలువ ఆక్రమణలు తొలగించడం.. జరుగుతూవస్తున్నది, ఈ కార్యక్రమంలో ఆవకాలువ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసి నాయుడు (నాయుడు )దొడ్డి రమేష్,పోలమరశెట్టి మురళి,ఆడారి జనార్ధన రావు,కాంద్రేగుల గాంధీ,ఆడారి కాశీ రావు,నాని పాల్గొన్నారురైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## కోవిడ్ -19 వ్యాప్తి...ఆంధ్రప్రదేశ్ సర్కార్ కీలక సూచనలు



**అచ్యుతాపురం, మే 24, మేజర్‌న్యూస్:** కరోనా వైరస్ వ్యాప్తి నేపద్యంలో ఏపీ ప్రభుత్వం కీలక సూచనలు చేసి పెద్ద ఎత్తున గుంపులుగా గుమిగూడొద్దందని సూచించింది రైల్వే స్టేషన్లు, బస్టాండ్స్, ఎయిర్పోర్ట్లు వద్ద కోవిడ్- 19 నియమావళిని పాటించాలంది రద్దీ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని 60 ఏళ్లు దాటిన వారు ఇండ్లలోనే ఉండాలని పేర్కొంది దగ్గిన లేదా తుమ్మినప్పుడు చేతులు అడ్డుపెట్టుకోవాలని, చేతులు సబ్బుతో కడుక్కోవాలి సూచించింది. ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు.

## స్పీకర్ అయ్యన్నను కలిసిన విజయ్



**మునగపాక, మే 25, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ని మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోటవిజయ్ శనివారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీకి మంచి రోజులు వస్తున్నాయని, ప్రతి కార్యకర్త సైనికుని వలె పనిచేసే మహానాడు సభను విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శీను, అనకాపల్లి జిల్లా మహిళ అధ్యక్షులుఆడారి మంజు, %వీ ఎ =% నాయుడు,దాడి శీను, సబ్బి శీను, కాంద్రేగుల శంకర్, పెంటకోట శ్రీరామ్ మూర్తి,దాడి జగన్నాథరావు, దాడి గంగాజి, మల్ల శేషు,ఆడారి కాశీ రావు, ఆడారి బాలాజీ, ఇందలప్రసాద్ దొడ్డి బుజ్జి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయాలి ఎమ్మెల్యే బండారు



**వి మాడుగుల, మే 25, మేజర్‌న్యూస్:** ఏపీ వైద్య విధాన పరిషత్తు ఆధ్వర్యంలో ఐదు కోట్ల 30 లక్షలతో మాడుగుల లో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఆదేశించారు జూలై మొదటి వారం కల్లా ప్రారంభోత్సవానికి తయారు చేయాలని ఆయన అన్నారు టిడిపి నేతలు మాజీ ఎంపీపీ మార్కెటింగ్ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు నందారపు సన్యాసిరావు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ లెక్కల కాశి బాబు మజ్జి బాబ్జి మరువాడ ఈశ్వరరావు తో కలిసి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ బి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పరిశీలించారు అన్ని గదులు పరిశీలించారు జూలై మొదటివారం కల్లా ఆసుపత్రి ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## స్వచ్ఛ దివస్ - స్వచ్ఛ ఆంధ్ర పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక, మే 25, మేజర్‌న్యూస్:** మండలంలో నాగవరం గ్రామంలో శనివారం స్వచ్ఛభారత్ లో భాగంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మండల తహసీల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి రోడ్డు పక్కన ఉన్న చెత్తచెదారం తొలగించి అక్కడున్న ప్రజలు అవగాహన కల్పించి, చెత్త తొలగించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు తడి పొడి డస్ట్ బిన్ లోనే వెయ్యాలని, రోడ్డు పక్కన వేయరాదని, అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, కాళ్ళ చంద్రమోహన్, పాలపిని సత్యనారాయణ,గోసాల గోవింద, జెకె బ్రదర్స్, మల్ల కాళేశ్వరరావు, ఎమ్. ఆనంద్, వీర మహిళ సరోజిని తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**రావికమతం, మే 24, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా స్థిరపడడానికి వివిధ పథకాలు అమలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్ రాజు తెలిపారు. కొత్తకోట బీసీ హాస్టల్ లో ఆంధ్రప్రదేశ్వెనుకబడిన వర్గాల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక అవసరాలకు మహిళలు పురుషులపై ఆధార పడకూడదని తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనికోసం వివిధ రకాల పథకాలు, శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. వీటిని మహిళలు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కేంద్రంలో 140 మంది మహిళలకు 90 రోజులపాటు మహిళల జాకెట్లు, లంగాలు, తదితర అన్ని రకాల దుస్తులు తయారు చేయడం నేర్పుతారన్నారు. శిక్షణ తరువాత దుస్తుల తయారీ ద్వారా స్వయం ఉపాధి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజన కొండనాయుడు,బంటు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రేషన్ అందించే ఎండియు వాహనాలను యధావిధిగా కొనసాగించాలి



**మునగపాక, మే 25, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇంటింటికి రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న ఎండీయూ వ్యవస్థను రద్దు చేయడం అన్యాయమని, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ అన్నారుమండలంలోని ప్రజలందరూ కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని 72 నెలలకు సేవలు అందించడానికి గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఒప్పందం కుదుర్చుకుందని ఇంకా 20 నెలల ఉండగానే ఎండీయూ వ్యవస్థను ఈ కూటమి ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని ఒకవైపు ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని వాలంటీర్లకు పదివేల రూపాయలు జీతం అందిస్తామని ప్రగల్భం పలికిన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి తిరోగమన దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తుందని అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్ వ్యవస్థను రద్దు చేసినటువంటి ప్రభుత్వం ఇప్పుడు ఎండీయూ ఆపరేటర్లను తొలగించడం ద్వారా మరింత ప్రజలకు ఇబ్బందులు కలుగ చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందనిఅన్నారు, మండల వైయస్ పార్టీ అధ్యక్షులు ఆడారి అచ్చం నాయుడు మాట్లాడుతూ ప్రజలంతా 2024 లో జరిగిన ఎన్నికలలో కూటమి నాయకులు ఏదో చేస్తారని వారి కల్లబొల్లి హామీలను నమ్మి ఓట్లేసి గెలిపించినందుకు తగిన శాస్తి జరిగిందని ఇంకా ఎన్ని అరాచకాలు చూడవలసి వస్తుందో ఆ దేవుడికే తెలియాలని ఆవేదన వ్యక్తంచేశారుమండల యువజన అధ్యక్షుడు బొడ్డెడ లిల్లీ మాట్లాడుతూ . ఇప్పటికే రాష్ట్రంలో ప్రజలందరూ మరలా ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయా మరలా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడం ద్వారా చేసిన తప్పులను సరిదిద్దుకుందాము అని ఎదురుచూస్తున్నారని అన్నారుఈ కార్యక్రమంలో మునగపాక మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మొల్లేటి నారాయణరావు, మొల్లేటి వినోద్, పిల్లి అప్పారావు,బొడ్డేడ బుజ్జి, మొల్లేటి నాయుడు, మల్ల భాస్కర్,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రేజేరు రైతు సేవా కేంద్రంలో నవధాన్యాలపై అవగాహన



**బాడంగి,మే,24, మేజర్ న్యూస్:** రేజేరు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకుడు వాడాడ సాయికుమార్ ఆధ్వర్యంలో శనివారం రైతులకు నవధాన్య విత్తనాల సాగుపై అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట సాగు ద్వారా భూమి సారాన్ని మెరుగుపర్చుకునే విధానంపై వివరంగా రైతులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి చిరుధాన్యాలు, నూనె గింజలు, అపరాలు, సుగంధ ద్రవ్యాలు వంటి వివిధ రకాల విత్తనాలను కలిపి భూమిలో కలియదున్నడం వల్ల నేల సారవంతంగా మారుతుందని తెలిపారు. దీని ఫలితంగా నేలలో సూక్ష్మజీవుల పెరుగుదల, మైక్రోబాక్టీరియా అభివృద్ధి, ఆర్గానిక్ కార్బన్ లోపం తక్కువై, భూమి ఆరోగ్యంగా మారుతుందని వివరించారు. ఇంకా, పచ్చిరొట్ట సాగు వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరగడం, కలుపు మొక్కల నివారణ, చీడపీడల ఉధృతి తగ్గడం వంటి ప్రయోజనాలూ ఉంటాయని తెలిపారు. ఈ విధానాన్ని పాటించడం ద్వారా సాగులో దిగుబడులు మెరుగుపడతాయని చెప్పారుఈకార్యక్రమంలో పాల్గొన్న రైతులకు వివిధ రకాల విత్తనాలను కలిపి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని ఆసక్తి చూపారు.

# ఎమ్మెల్యే బేబినాయన స్వంత నిధులతో ఆసుపత్రి అభివృద్ధి



**బొబ్బిలి,మే 24: మేజర్ న్యూస్:** బొబ్బిలి రాజా "శతజయంతి సందర్భంగా" స్వంత ఖర్చులతో ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు బేబీనాయన) తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి రాజావారు స్వర్గీయ ఆర్. వీ. జి. కే. రంగారావు శతజయంతి సందర్భంగా (సెంటెనరియన్ ఇయర్), వారి చిన్న కుమారులైన ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో తమ స్వంత నిధులతో పలు సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం తరుపున ఆసుపత్రి అభివృద్ధి కొరకు కావలసిన నిధులకోసం వైద్యఆరోగ్య శాఖ మంత్రితో చర్చించిన విషయం గతంలో తెలియజేశారు. వాటితో పాటు తమ తండ్రి జ్ఞాపకార్థం స్వంత నిధులతో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నట్లు సూపరింటెండెంట్ డా.జి.శశిభూషణ్ కి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆసుపత్రి వైద్యులతో కలిసి స్వయంగా ఆసుపత్రిని పరిశీలించి ఎక్కడెక్కడ అత్యవసర సౌకర్యాలు ఏర్పాటు చేయవలసి ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ త్వరలోనే తమ వ్యక్తిగత సిబ్బందిని పంపించి పనులు మొదలయ్యేలా చూస్తామన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిణపై సమావేశం



**బొబ్బిలి, మే 24: మేజర్ న్యూస్:** యో గాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా మండల ప్రజా పరిషత్ బొబ్బిలి కార్యాలయం నందు శని వారం ఉదయం 11 గంటలకు అందరూ మండల లెవెల్ అధికా రులకు సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఎంపిడిఓ పి రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల రోజులు చేయవలసిన కార్యక్రమాలు కార్యాచరణ తెలియపరచడమైనది. మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 26 సోమవారం ఉదయం 6 గంటల నుండి మండల ప్రజాపరిషత్ కార్యాలయము బొబ్బిలి నుండి ర్యాలీ మరియు యోగాసనాలు జరుపబడును. ఈ కార్యక్రమమునకు ఆయుర్వేద డాక్టర్లు, ఆయుష్ ట్రాక్టర్లు, హెూమియో డాక్టర్లు, అల్లోపతి డాక్టర్లు మిగిలిన డిపార్ట్మెంట్ వాళ్ళందరూ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బొబ్బిలి సీనియర్, జూనియర్ ఏజీపీగా చెల్లారపు నియామకం



**బొబ్బిలి, మే 24: మేజర్ న్యూస్:** బొబ్బిలి సీనియర్ మరియు జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగాగా బొబ్బిలికి చెందిన సీనియర్ న్యాయవాది శ్రీ చెల్లారపు సత్యనారాయణను న్యాయ శాఖ ముఖ్య కార్యదర్శి గొట్టాపు ప్రభావతి నియామక ఉత్తర్వులు అందజేశారు. అమరావతి సచివాలయంలో న్యాయశాఖ ముఖ్య కార్యదర్శి నియమించారు. వారి నియామకంపై బొబ్బిలి శాసన సభ్యులు బేబీ నాయన, మాజీ మంత్రి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగా రావు, మాజీ శాసనసభ్యులు,బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ అల్లాడు భాస్కర రావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు పాణిగ్రాహి, రామకృష్ణ, చోడిగింజ రామారావు, న్యాయవాద గుమస్తాలు కోర్టు సిబ్బంది హర్షం వెల్లడించారు.

# రారెత్తిస్తున్న ఎండలు.. అల్లాడిపోతున్న ప్రజలు



**రామభద్రపురం, మే 24, మేజర్ న్యూస్:** గత కొన్నిరోజులుగా ఎండలు రారెక్కిస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ఎండలు ఒక్కసారిగా పెరిగి పోవడంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. ఉదయం 8 గంటలు దాటిన తరువాత బయటకు వెళ్లలేక ఆందోళన చెందుతున్నారు. ఈ ఎండతోపాటు ఉక్కపోత కూడా ఎక్కువగా ఉండడంతో వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు మండలంలోని ఆరికతోట సమీపంలో ఈగల అశ్వని అనే మహిళ తాటిరేకుల గొడుగుతో సేద తీరుతోంది. అయితే ఈ ఎండల వేడిమికి ప్రజలు తప్పని సరిగా గొడుగులు, తలపైన దవల్స్ ఉపయోగించుకోవాలని వైద్యాధికారులు సూచనలు ఇస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ వేసవి కాలంలో విద్యుత్ కోతలు కూడా ప్రజలను ఎంతగానో వేధిసున్నాయి. ఒకపక్క ఉక్కపోత, మరోవైపు కరెంటు కోతలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.




# లక్షా 40 వేలకోట్ల అప్పు తెచ్చి ఏం చేశారు?: బొత్స



**విజయనగరం బ్యూరో , మే24 , మేజర్ న్యూస్ :** కేంద్రం నుంచి తీసుకొచ్చిన అప్పులపై లెక్క చెప్పాలని కూటమి ప్రభుత్వాన్ని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నిలదీశారు. శనివారం విజయ నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. వేల కోట్ల అప్పులు తీసుకురావడాన్ని ఆయన తప్పు బట్టారు. అలాగే ప్రభుత్వంపై ప్రశ్నలు కురిపించిన జగన్ ను బొత్స సమర్థించారు. జగన్ అడిగిన అన్ని ప్రశ్నలకు చంద్రబాబు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే నన్నారు. సూపర్-6 హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురాలేదని విమర్శించారు. రూ.లక్షా 40 వేల కోట్ల అప్పు తెచ్చారు కానీ.. ఉపాధిహామీ కూలీలకు డబ్బులు ఇవ్వడంలేదని బొత్స పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలు అవస్థలు పడుతున్నాయన్నారు. ప్రజల గురించి కూటమి నాయకులు అసలు పట్టించుకోవడంలేదన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. గిట్టుబాటు ధరలు కల్పించకుండా ప్రభుత్వం ఏం చేస్తోందని, ప్రజలు, రైతులను విస్మరించడం కూటమి ప్రభుత్వానికి సరికాదని మాజీ మంత్రి బొత్స వ్యాఖ్యానించారు.

# పచ్చి రొట్ట ఎరువులు సిద్ధం: ఏడీ శ్యాంసుందర్



**బొబ్బిలి, మే 24: మేజర్ న్యూస్:** ఖరీఫ్ పంటకాలానికి సంబంధించి పచ్చిరొట్ట ఎరువులు ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. వీటిని రైతులకు 50 శాతం రాయితీపై ఇవ్వడం జరుగుతుంది. బొబ్బిలి మండలం సంబంధించి జిలుగులు 370 క్వింటాళ్లు, కట్టెజనుము 80 క్వింటాళ్లు, పిల్లి పెసర పది క్వింటాళ్లు, మరియు ఈసారి నూతనముగా మూడు రకాలు విత్తనాలు కలిపి ఒక కిట్ గా కూడా ఇవ్వడం జరుగుతుంది. అనగా జీలుగులు నాలుగు కేజీలు కట్టే జనుము నాలుగు కేజీలు మరియు పిల్లి పెసర రెండు కేజీలు చొప్పున 10 కేజీలు కిట్ అనేది నవధాన్యాల రూపంలో రైతులకు అందుబాటులో కూడా ఉండడం జరుగుతుంది. జిలుగులు 10 కేజీలు బస్తా సబ్సిడీ పోను రైతుకి 615 రూపాయలు, కట్టజనము 10 కేజీలు బస్తా రాయితీ పోను 545, పిల్లి పెసర ఎనిమిది కేజీలు బస్తా రాయితీ పోను 720 రూపాయలు, గాను మరియు మిక్స్ నవధాన్యాల కిట్టు 10 కేజీలు బస్తా 648 రూపాయలు రాయితీపై రైతుకు అందుబాటులో కలవు. రైతు సోదరులు అందరు కూడా వరి వేయడానికి ముందుగా తొలకరి జల్లుల్లో దుక్కి దున్ని పచ్చిరొట్ట ఎరువులను వేసుకోవడం వలన భూమి సారవంతం కోల్పోకుండా ఆరోగ్యవంతంగా తయారు చేస్తూ ఎరువులు మోతాదు కూడా తగ్గించుకోవడానికి అవకాశం ఉంటూ పంట లేని కాలంలో కలుపు నివారణ కూడా చేసుకోవచ్చని సూచించారు. ప్రతి రైతు కూడా ఈ పచ్చి రొట్టె ఎరువులు వాడాలని ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.

# తిప్పలవలసకు చెందిన 75 కుటుంబాలు జనసేనలో చేరిక



**పూసపాటిరేగ, మే 24: మేజర్ న్యూస్:** మండలంలోని మత్స్యకార పంచాయతీ అయిన తిప్పలవలసకు చెందిన ఉప సర్పంచ్ మైలపల్లి అరుణతో పాటు 75 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. భాగాపురం మండలంలోని ముంజేరు జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లోకం నాగమధుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సాదరంగా ఆహ్వానించి కండువాలను వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగమది మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీ లో చేరడం శుభపరిణామం అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలకు సభ్యత్వాల విషయంలో కూడా అత్యధికంగా సభ్యత్వాలు చేసినందున జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అభినందిస్తూ ప్రశంసా పత్రాలను కూడా అందజేసిన విషయాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గుర్తు చేశారు. సభ్యత్వాలు తీసుకున్న వారికి ప్రమాదవశాత్తు మరణించిన 5 లక్షల భీమా పరిహారం అందుతుందని, అదే విధంగా గాయపడిన వారికి 50,000 అందించడం జరుగుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి, నెల్లిమర్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేలా తన వంతు పూర్తి సహకారాన్ని అందించనున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పతివాడ శ్రీనివాసరావు ,కోట్ల రఘు, జలపారి శివ, జమరాజు, కారెప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.




## సీఐగా ఎం. శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ...



**నరసన్నపేట, మే 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సీఐగా ఎం. శ్రీనివాసరావు శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు. మన్యం జిల్లా పార్వతీపురం నుంచి నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చారు . ఇక్కడ సీఐ గా పనిచేసిన జె.శ్రీనివాసరావు విశాఖపట్నం రేంజ్ కు బదిలీ అయ్యారు. సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిఐ కు స్వాగతం పలికారు. నరసన్నపేట సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని సిఐ అన్నారు.

**ట్రాఫిక్ పై దృష్టి సారించండి :** నరసన్నపేట పట్టణ పరిధిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ జఠిలమవుతుందని, స్థానిక పల్లిపేట జంక్షన్ మొదలుకొని కాంప్లెక్స్ వరకు ప్రధాన రహదారి ఇరువైపులా ఆక్రమణలు పెరగడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, కళాశాల రహదారిలో భారీ వాహనాల ప్రవేశంతో కళాశాల రోడ్డు బజార్ ప్రాంతాలలో రాకపోకలు సాగిస్తున్న ప్రజలు ట్రాఫిక్ సమస్యతో విసుగు చెందుతున్నారని, ఉదయం సాయ ఓంత్రం సమయాలలో ట్రాఫిక్ నియంత్రణకు, ట్రాఫిక్ చక్కదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, పట్టణ ప్రజలు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## అన్నదాతను ఆదుకునే సంకల్పం

**- యుద్ధ ప్రాతిపదిక సాగునీటి వనరుల నిర్వహణ పనులు.**

**- గతాడాది కంటే ముందస్తుగానే సాగునీరు అందించేందుకు సన్నహాలు**

**- ఎమ్మెల్యే గౌతు శిరీష చిత్తశుద్ధిని కొనియాడిన టిడిపి నేతలు**



**పలాస, మే 24,మేజర్‌న్యూస్:** ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని అనే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సంకల్పం మేరకు అన్నదాతకు ఆసరాగా యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పలాస మండలం, లక్ష్మీపురం గ్రామం వద్ద, వంశధార ఎడమ ప్రధాన కాలువకు సంబంధించిన గుర్రాలగెడ్డ లో పూడికతీత పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది ముందస్తుగానే వంశధార కాలువ నుంచి సాగునీటిని రైతులు చెంతకు చేర్చేందుకు ఎమ్మెల్యే శిరీష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సాగినీటి వనరులను అభివృద్ధి చేసేందుకు కోటి రూపాయల నిధులు మంజూరవగా, ప్రధానంగా వంశధార కాలువతో పాటు మిగిలిన ఉపకాల్వలను అభివృద్ధి చేసేందుకు రూ. 85 లక్షలు వెచ్చించనున్నట్లు చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు, నీటి సంఘాల అధ్యక్షులు నీటి వనరుల స్థితిగతులను అంచనా వేసి, నివేదిక రూపొందించారని వారి సేవలను కొనియాడారు. రెండు వారాల్లో పూడికతీత పనులను చేపట్టి సాగునీటిపారుదలకు ఉన్న అడ్డంకులను అధిగమిస్తామని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పీరికట్ల విఠల్, దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు గొనప నిరంజన్, లక్ష్మి పురం నీటి సంఘ అధ్యక్షులు సిస్టు మురళి, నగరంపల్లి నీటి సంఘం అధ్యక్షులు దువ్వాడ అప్పారావు, కవిటి నీటి సంఘ అధ్యక్షులు దాసరి దాసరథి, అమలకుడియా నీటి సంఘ అధ్యక్షులు వరిశ తారకేశ్వరరావు, టీసీ మెంబెర్స్ యాదల్ల నాయక్ రావు, హేమసుందర్, కోళ్లకోట నీలకంఠం అబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం, తెలుగుదేశం పార్టీలో ఒక గౌరవం

**- ఎమ్మెల్యే గొండు. శంకర్**



**శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్:** స్థానిక టీడీపీ కార్యాలయంలో శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు .శంకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని, ఇదొక మహోత్తర కార్యాచరనన్నారు. టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం ఈ దేశం పార్టీ లో ఒక గౌరవమని, రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్తలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారిని దృష్టిలో ఉంచుకొనే ఈ శాశ్వత సభ్యత్వాన్ని అమలుపరిచారన్నారు. శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న ప్రతీ వ్యక్తికి సౌలభ్య సౌకర్యాలను టీడీపీ కల్పిస్తుందన్నారు. ఇందులో భాగముగా ఈ రోజు జిల్లా నలుమూలల నుండి వచ్చి శాశ్వత సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు శాశ్వత సభ్యత్వ కార్డులను అందించారు.

## కాంప్లెక్స్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్**



**శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్టీసి కాంప్లెక్స్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాంప్లెక్స్ లో మరుగుదొడ్లు, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించి ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మరికొన్ని చోట్ల తాగునీటి సదుపాయాన్ని కల్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు ప్రయాణీకులకు బస్సుల సమయాలను తెలియచేసే సమాచార పట్టికలను పరిశీలించారు. ప్రయాణీకులతో బస్ స్టేషన్ లో గల సౌకర్యాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఆకాశపు విజయకుమార్, ఒకటి, రెండవ డిపో మేనేజర్లు అమరసి ంహుడు, శర్మ,, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటి కలకు ఊపిరినివ్వండి

**- అర్బన్ హౌసింగ్‌పై కలెక్టర్ సమీక్ష**



**శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్:** పట్టణాల్లో పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వార్డు సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఏ దశలోనూ ఆలస్యం జరగకూడదని, లబ్ధిదారుల ఇంటికల త్వరగా సాకారమవాలంటే అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఆయన మాట్లాడుతూ అర్బన్ హౌసింగ్ పథకాల కింద ఎస్సీ, బీసీ, ఎస్టి వర్గాలకు అదనంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ నిధులు ఇంటి నిర్మాణానికి ఊతమివ్వడంతో పాటు, వారికి జీవితాంతం భద్రతను కల్పిస్తాయని వివరించారు.పథకాలు భౌతికంగా వాస్తవ రూపం దాల్చాలంటే ప్రతి స్థాయిలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. హౌసింగ్ కాలనీల్లో రోడ్లు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఇంటిని మ్యాపింగ్ చేయాలని, గృహ నిర్మాణ ప్రగతిని భౌతికంగా చూపించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, హౌసింగ్ పీడీ నగేష్, వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అన్నార్థులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..**



**నరసన్నపేట, మే 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను నిరుపేద బాధితులకు అందజేశారు.పోలాకి మండల వెదుల్లవలస శివాలయం అర్చకులు అత్తిలి శ్రీనివాసరావుకు బ్రెయిన్ సర్జరీ కోసం 45,000 (నలభై ఐదు వేల రూపాయలు) చెక్కును, చెల్లాయివలస గ్రామం ముద్దాడ తవిటినాయుడుకు కిడ్నీ వ్యాధి సర్జరీ కోసం 1,78,750 (లక్ష డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల యాభై రూపాయలు) చెక్కును,అంబీరుపేట గ్రామం మళ్ళ వైకుంఠరావుకు కుడి కాలు సర్జరీ కోసం 60,000 (అరవై వేల వేల రూపాయలు) చెక్కును అందించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ,మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు మాజీ DLDA ఛైర్మన్ సూరపు నారాయణదాసు,పంచిరెడ్డి సింహాచలం,సంపతిరావు రామన్న ,బోర వెంకట్రావు,పూడి కుర్మారావు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు.

## రాజకీయాలకు అతీతంగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం..

**- సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గారు...**



**సారవకోట, మే 24, మేజర్‌న్యూస్:** ఈ రోజు సారవకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో మండలంలోని సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

ఈ కార్యక్రమంలో ఎంపిపి ,ఎంపీడీవో ,సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**విశాఖపట్నం, మే 24, మేజర్ న్యూస్:** ఆదివారం వివిధ జరగనున్న యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం ఏవీఎన్ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏర్పాటు చేస్తున్న కేంద్రాలతో పాటు, వివిధ కేంద్రాలను సందర్శించి ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. లోపభూయిష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ క్రమంలో ఏవీఎన్ కళాశాలలో జరుగుతున్న ఇన్విజిలేటర్ల శిక్షణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు.

## యోగా శిక్షకులుగా చేరేందుకు అవకాశం: ఝూనీ లక్ష్మీ భాయి

**విశాఖపట్నం, మే 24, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు తర్ఫీదు ఇచ్చేందుకు గాను ఔత్సాహికులైన శిక్షకులు ప్రత్యేక లింకు ద్వారా రిజిస్ట్రేషన్ కావొచ్చని ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఝూన్సీ లక్ష్మీ భాయి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. https://yogandhra.ap.gov.in/#/home/index అనే లింకు ద్వారా నమోదు కావొచ్చని సూచించారు. రిజిస్టర్ అయ్యి పౌరులకు శిక్షణ అందజేసిన వారికి మొరార్జీ దేశాయ్ నేషనల్ యోగా ఇన్స్టిట్యూట్ ద్వారా సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఆమె సూచించారు.

## 10వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్



**ఆరిలోవ, మే 24, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10వ వార్డు ఆదర్శ నగర్ కొండ ప్రాంతంలో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి స్థానిక వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదర్శ నగర్ కొండవాలు ప్రాంతంలో సుమారు 40 లక్షలు రూపాయలు వ్యయంతో శనివారం కార్పొరేటర్ మధ్యలో రామలక్ష్మీ రాజశేఖర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, బీజేపీ అధ్యక్షులు దొంతల రమణ, జనసేన అధ్యక్షులు బండి రాజా రమేష్, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్,బూత్ కన్వీనర్స్ సంతోష్ కుమార్, మొల్లి అప్పారావు, జీవీఎంసీ ఏఈ వెంకట్రావు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# కందివలసలో అభివృద్ధి పరుగులు





**పూసపాటిరేగ, మే 24, మేజర్ న్యూస్:** ఒకప్పుడు అసౌకర్యాలకు చిరునామా కందివలస పంచాయతీ. అటువంటి కందివలస పంచాయతీని ఆధ్యాత్మికంగా, అభివృద్ధి పరంగా పరుగులు తీయిస్తున్నారు ఆ సర్పంచ్ దేశెట్టి గణేష్. మౌలిక సదుపాయాల్లో అద్వానంగా ఉన్న కందివలస పంచాయతీ ఎలాగైనా అభివృద్ధి చేసి ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పించాలని సర్పంచ్ గణేష్ పట్టుదల ఇప్పుడే ఆ పంచాయితీకి మండలంలోని ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల ఐదేళ్ల కిందట పంచాయతీల ఆనుకొని చెరువు ఉండడంతో వర్షాలు పడితే కందివలస పల్లపు ప్రాంతంగా మారి చెరువును తలపించే విధంగా ఉండేది. స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అడుగుజాడల్లో నడుస్తూ సర్పంచ్ గణేష్ చొరవ తీసుకుని మేరక ప్రాంతాన్ని ఎత్తు చేయడమే కాకుండా ఐదు కిలోమీటర్ల మేర పంచాయతీ నిధులతో సిసి రహదారులతోపాటు డ్రైనేజీలను కూడా నిర్మించడంతో పంచాయతీలో మురుగు సమస్య తొలగినట్లు అయింది. అదే విధంగా గతంలో సర్పంచ్ గణేషు వారి కుటుంబీకుల చొరవతో సచివాలయం, రైతు భరోసా, వెళ్లే సెంటర్ భావన నిర్మాణాలకు గాను 16 సెంట్లు భూమిని ఉచితంగా ఇవ్వడమే కాకుండా అదే ప్రాంగణంలో భవనాలను సర్వ వేగంగా నిర్మించి ప్రజలకు సకాలంలో అందుబాటులోకి సేవలు అందించే విధంగా సర్పంచ్ చొరవ తీసుకోవడం వలన పంచాయతీ ప్రజల నుంచి ప్రశంసలు వ్యక్తం చేశారు. అప్పట్లో సచివాలయ ప్రాంగణానికి స్థలం ఉచితంగా అందించుకుంటే వేరే పంచాయతీకి సచివాలయం తరలిపోయదని సర్పంచు ముందు చూపు చొరవల్లే ప్రజలకు అందుబాటులోకి సచివాలయాన్ని నిర్మించడం వలన సేవలో అందుబాటులోకి తీసుకురావడం సర్పంచ్ గణేష్ పనితీరుకు నిదర్శనమని పంచాయతీకి చెందినవారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తాగునీటి సమస్య కూడా కందివలసను వేధించేది. ఆ సమస్యకు కూడా చెక్ పెట్టాలన్న ఉద్దేశంతో సర్పంచ్ అదనంగా 60 కులాయి తేపులను వేసి తాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా రెండు పూటలా తాగునీరు అందిస్తూ వస్తున్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలోనూ కందివలస ముందు వరసలో నిలుస్తోంది. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తూనే ప్లాస్టిక్ వ్యర్థాలను లేకుండా సర్పంచ్ చొరవ చూపుతో పలు వీధుల్లో రహదారులు ఆహ్లాదకరంగా నిలుస్తున్నాయి. అంతేకాకుండా ప్రాచీన కాలం నుంచి అనాదిగా వస్తున్న గ్రామదేవతల ఆలయ నిర్మాణాలను కూడా చేపడుతూ ఆధ్యాత్మిక శోభకు కందివలస సంతరించుకుంటుంది. కందివలస పంచాయతీ ఆరాధ్య దైవమైన గంగాలమ్మ గుడి నిర్మాణాన్ని 25 లక్షలతో చేపట్టగా, అదే విధంగా బంగారము గుడి నిర్మాణానికి గాను రూ. 10 లక్షలు వ్యయంతో గుడిని నిర్మించారు ఇందుకు అదనంగా టీటీడీ కూడా కొంతమేర నిధులు సమకూర్చడంతో గుడుల నిర్మాణాలు అందుబాటులోకి రావడంతో భక్తి పార్వస్వంతో కందివలస పంచాయతీ విరాజిల్లుతోంది. పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసినప్పటికీ విద్యాపరంగా పంచాయతీ పరంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చడమే తన చిరకాల వాంఛ అని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి తీసుకువెళ్లి ఉన్నత పాఠశాల గా అప్గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ స్పష్టం చేశారు.

# వృద్ధ మహిళలను తీవ్రంగా గాయపర్చి ఆభరణాలు నిలువుదోపిడీ







- **అపస్మారక స్థితిలో వృద్ధులు**
- **సంఘటన స్థలానికి డీఎస్పీ, సిఐ, క్లూస్ టీమ్**

**చీపురుపల్లి, మే 24, మేజర్ న్యూస్:** పట్టణంలోని రాజాం, పాలకొండ వెళ్ళే మెయిన్ రోడ్డు ఆనుకుని ఉన్న ఇంటిలో అర్ధరాత్రి దాటిన తరువాత భారీ చోరీ జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు వృద్ధ మహిళలు తీవ్రంగా గాయపరిచిన దుండగులు వారి ఒంటిపై ఉన్న బంగారం, ఇంటిలో ఉన్న వస్తువులు దోపిడీ చేసిన సంఘటన పట్టణంలో సంచలనం రేకెత్తించింది. చీపురుపల్లి నుంచి రాజాం వెళ్ళే ప్రధాన రహదారికి ఆనుకొని కొత్తగా నిర్మాణం చేపడుతున్న రైల్వే బ్రిడ్జి సమీపంలో సంఘటన చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన వ్యాపారి వారణాసి సురేష్ అనే వ్యక్తి ఇంటిలో వారణాసి కస్తూరి, వైశ్యరాజు చిట్టితల్లి అనే ఇరువురు వృద్ధ మహిళలు ఘాడ నిద్రలో వుండగా అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వెనుక భాగం నుండి ఇంటిలోకి చొరబడి దోపిడీకి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇద్దరు వృద్ధ మహిళలు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా మారణాయుధాలతో వారి పై విచక్షణారహితంగా దాడి చేసి తలపై బలంగా ఆయుధంతో కొట్టారు. ఈ క్రమంలో వృద్ధ మహిళలు ఇద్దరు తీవ్రంగా గాయపడి అస్వస్థతకు గురికావడంతో దుండగులు వచ్చిన పనిని పూర్తిచేసుకుని వెళ్లిపోయారు. శనివారం ఉదయాన్నే పాలు ఇచ్చేందుకు వచ్చిన పాల వ్యాపారి రక్తపు మడుగులో ఉన్న ఇద్దరు వృద్ధ మహిళలను ఇంటిలో పడి ఉన్న దృశ్యాన్ని చూసి బంధువులకు సమాచారం అందజేశారు. అనంతరం చీపురుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వృద్ధ మహిళలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గాయపడిన వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. దుండగులు ఆయుధాలతో తల భాగంలో బలమైన గాయాలు చేయడంతో మహిళలు అపస్మారక స్థితిలోకి చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం డీఎస్పీ రాఘవులు, సీఐ శంకర్రావు చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం ఎస్ ఐ లు సంఘటన స్థలానికి చేరుకొన్నారు. క్లూస్ టీం తో పాటు జాగిలాలను కూడా రంగంలోకి దింపి దర్యాప్తును ప్రారంభించారు. ఈ దోపిడీతోపాటు మహిళలపై దాడికి పాల్పడిన దుండగుల ముఠా ఇతర రాష్ట్రాలకు చెందిన వారే ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. దోపిడీ జరిగిన ఇంటి యజమాని వారణాసి సురేష్ తీర్థయాత్రలో ఉండగా ఇంటిలో నివాసం ఉంటున్న ఇద్దరు మహిళలపైనే దాడి, దోపిడి జరిగిందని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.

దోపిడీలో ఏ మేరకు నష్టం జరిగింది, ఇంటి యజమాని సురేష్ ఇంటికి చేరుకుంటే తప్ప ఏ మేరకు నష్టం జరిగిందో స్పష్టంగా చెప్పలేమని పోలీసులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా దోపిడీ సంఘటన జరిగిన సమయంలో తీవ్రంగా గాయపడిన మహిళలు ఒకరు అస్వస్థకు చేరుకోగా మరో మహిళ దోపిడీకి ప్రయత్నం చేసినది ఇద్దరు వ్యక్తులేనని అసంపూర్ణంగా వివరించినట్లు బంధువులు తెలిపారు. దోపిడీకి పాల్పడిన వ్యక్తులు ఎటువంటి ఆధారాలు లభించకుండా రక్తపు మరకల వద్ద కారం పొడిని వేశారని పోలీసులు వివరించారు. ఈ దోపిడీకి సంబంధించి పూర్తి వివరాలను వివరించడానికి సమయం పడుతుందని పోలీస్ వర్గాలు తెలిపాయి. చీపురుపల్లి లో సంచలనం కలిగించిన ఈ సంఘటనపై పోలీస్ ఉన్నత అధికారులు దృష్టి సారించి త్వరితగతిన నిందితులను అదుపులోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సూర్య



## యెర్నిమాంబ అమ్మవారి ఆలయంలో అన్నసమారాధన



**విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్:** జ్ఞానపురంలో యెర్నిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవము లలో బాగంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం దేవస్థానం వద్ద భక్తులకు అన్న సమారాధన చేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సురేష్ బాబు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చెయ్యండి

### ఎండియు ఆపరేటర్లు తహశీల్దార్ కె ఆనందరావుకు వినతి



**పద్మనాభం, మే 24, మేజర్‌న్యూస్:** 2021 ఫిబ్రవరి 1వ తారీఖు నుంచి ఇంటి ఇంటికి రేషన్ పంపిణి వ్యవస్థలో భాగంగా ఎస్.సి, ఎస్.టి, బి.సి మైనారిటీ ఇ బి.సి. కార్పొరేషన్ల ద్వారా వ్యవస్థలోకి వచ్చాము. 2025 మే 20వ తారీఖున జరిగినటువంటి కేబినట్ సమావేశం అనంతరం పౌరసరఫరాల మంత్రి నాదండ్ల మనోహర్ ఎం.డి.యు వ్యవస్థను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. మాకు 2027 జనవరి నెల వరకు ప్రభుత్వంతో అగ్రిమెంట్ ఉంది. ఎం.డి.యు వ్యవస్థ రద్దు వెనుక 9,260 ఎం.డి.యు ఆపరేటర్లు అదనంగా 9,260 హెల్పర్లుకు ఉపాధి లేకుండా చేసారు. ఈ నిర్ణయాన్ని ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి 18,500 మందిని అనాలోచిత నిర్ణయం వల్ల రాత్రికి రాత్రే రోడ్లు పాలు చేశారు. ఈ వ్యవస్థను నమ్ముకుని 18,500 కుటుంబాలు వారి జీవనం సాగిస్తున్నారు. హటాత్తుగా తీసుకున్న నిర్ణయం వల్ల ఎం.డి.యు ఆపరేటర్లు వారి కుటుంబాలకు అన్యయం జరగడమే కాక పేద ప్రజలకు అందిస్తున్న నాణ్యమైన ఖచ్చితమైన తూకం అలాగే 2-3 కి.మీ నడిచి వెళ్ళి తెచ్చుకునే ఇబ్బందులు తిరిగి మళ్ళీ మొదలైయ్యాయి.గతంలో రేషన్ డీలర్లు చేస్తున్నటువంటి అవినీతిని అరికట్టడానికి 2015లో ఇప్పుడున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు డిజిటల్ కాటాను ఈ పాస్ మిషన్లను ప్రవేశ పెట్టారు. అయిన అక్కడక్కడ ఇప్పటి కూడా రేషన్ డీలర్ల దగ్గర బకాయిలు సుమారుగా 30 బస్తాల నుంచి 150 బస్తాల వరకు వ్యత్యాసలున్నాయి. అయినా ఈ కూటమి ప్రభుత్వ కళ్లకు కనిపించడం లేదు.ప్రకాశం జిల్లా,గుంటూరు జిల్లా మొన్నటికి మొన్న బయోమెట్రిక్ కార్డుదారులకు ఆధార్ ఈకెవైసి చేయమని గొడ్డు చాకిరి చేయుంచుకున్నారు. అలాగే విజయవాడ వరదల నేపథ్యంలో సి.యం. సహాయ నిధికి 52 లక్షల 45వేల 800 రూపాయలు ఒక రోజు వేతనాన్ని అందించడం జరిగింది అలాంటిది నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు అని చెప్పిన కూటమి ప్రభుత్వ 18,500 కుటుంబాలను రోడ్లు పాలు చేసారు. అదేకాక పేద ప్రజలకు రేషన్ తీసుకోవడానికి రోజులు తరబడి ఉఫాది పోగొట్టుకొని రేషన్ దుకాణాల ముందు పడిగాపులు కాసే దుస్థితిని తీసుకొచ్చారు.2027 వరకు ఎం.డి.యు వ్యవస్థని కొనసాగించడం లేదా 2027 వరకు అగ్రిమెంట్లో ఉన్న ప్రకారం 20 నెలలకు సంబంధించిన మొత్తం బకాయిలు మరియు 20 నెలలకు సంబంధించిన రూ.18,000/- చెల్లించాలి. ఎందుకంటే మీరంతగా మీరే వ్యవస్థనుండి మమ్మల్ని సాగనంపుతున్నారు. ఎం.డి.యు వ్యవస్థలో 10% రూ.62,000/- మేము చెల్లించాము. మిగిలిన 30% అమౌంట్ మాకు వచ్చేటువంట వెహికల్ రెంట్ ద్వారా రూ.3,000/- ఇ.ఎం.ఐ కి చెల్లిస్తున్నాము. మిగిలి 60% అమౌంట్ను వివిధ కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ రూపంలో పొందాము. మంత్రిగారు ఏదో మమల్ని ఉద్దరించినట్టు ఉచితంగా వాహనాలను ఇస్తున్నామని చెప్తున్నారు. మేము కష్టపడి పనిచేసిన దానికి ప్రతిఫలమే 30% మేము పే చేస్తున్నటువంటి ఇ.ఎం.ఐ లు. ఎవరు ఎవరికీ ఉచితంగా ఇవ్వడంలేదు. వినతిపత్రంలో తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోని మండలంలోని ఎండియూ ఆపరేటర్లందరూ పాల్గొనడం జరిగినది.

## అవంతి కళాశాలలో యోగా శిక్షణ తరగతులు



**భీమునిపట్నం, మే 24, మేజర్‌న్యూస్:**తగరపువలస అవంతి కళాశాలలో జె.ఎన్.టి.యు, గురజాడ విజయనగరం వారు సూచనలు మేరకు అంతర్జాతీ య యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు, ప్రతిరోజు కళాశాలలో అధ్యాపకులకు, ఇతర సిబ్బందికి మరియు విద్యార్థులకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నారు. మొదటిరోజు యోగా తరగతులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో విజయ వంతంగా నిర్వహించారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమంలో అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం థీమ్ గా యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ను గుర్తు చేసుకున్నారు సంపూర్ణమైన, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ ఒక ఔషదం అని కొనియాడారు . ఈ కార్యక్రమము ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, డా. షరీఫ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారికి తులసీదళార్చన



**విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్:** శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం అమ్మవారికి ప్రత్యేక తులసీదల అర్చన నిర్వహించారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్రం సమయాల్లో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## జూన్ 2న జరిగే ధర్నాలను జయప్రదం చేయాలి



**బొబ్బిలి, మే 24: మేజర్ న్యూస్:** జూన్ 2న మండల కార్యాలయం వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం గోడ పత్రికలు విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సుమారు 10 నెలల కావస్తున్న పేద మధ్యతరగతి ప్రజలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయక గతంలో టిడిపి ప్రభుత్వం కాలంలో మంజూరైన టిడ్కో గృహాలు లబ్ధిదారులకి మంజూరు చేయకపోవడంతో పేదలు అద్దె ఇంట్లో ఉండలేక తీవ్ర అధిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు .తక్షణమే కూటమి ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు విస్తీర్ణం గల స్థలం మంజూరు చేయాలని ఇల్లు నిర్మాణం కోసం ఐదు లక్షల నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేస్తూ పట్టణం జండా మహల్ జంక్షన్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూన్ 2న మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పాల్గొని ఈసందర్భంగా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జూన్ రెండున పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ తలపెట్టిన ధర్నా కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని అందుకు పెద్ద ఎత్తున పేదలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు గొల్లపల్లి తౌడు పోలీసు వెంకట సత్యనారాయణ, మూర్తి,కురం హరి, నాయుడు ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్బంధాలతో పోరాటాన్ని ఆపలేరు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస్



**గాజువాక, మే 24, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మెను నిర్బంధాలతో ఆపలేరని రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి వి శ్రీనివాస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల 5 రోజు జరుగుతున్న నిరవధిక సమ్మెకు సిపిఎం పార్టీ మద్దతు తెలిపిడానికి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస్ దీక్షా శిబిరానికి విచ్చేసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టీల్ డివిజన్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పాలకులు అధికారంలోకి రాక మునుపు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నశించిందని వల్లె వేసి నేడు ఆ నిరంకుశ నిర్బంధ విధానాలను అనైతికంగా ప్రదర్శిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుంటే దానికి వత్తాసుగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. పాలకులు శ్రమను గుర్తించాలి, పెట్టుబడి కంటే శ్రమ గొప్పదని అంగీకరించాలని ఆయన స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడుతామని గద్దెనెక్కి ఇప్పుడు మాట్లాడకుంటే ఆ ప్రజలే గద్దె దించుతారని ఆయన అన్నారు. స్టీల్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికులపై ఉత్పత్తి ఆధారపడిందని దానిని ఎవరు కాదన్నా సత్యమని వారి జోలికి వస్తే ఆ ఉత్పత్తికి తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. కనుక సమస్యను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ప్రధానితో మాట్లాడి కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పోరాటానికి సిపిఎం పార్టీ పూర్తి మద్దతును ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటంలో విజయం సాధించడం కోసం మరింత ఐక్యంగా కార్మిక వర్గం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా జెఎసి అధ్యక్షులు ఎం జగ్గు నాయుడు మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ తో కార్మికులకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా జెఎసిగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అఖిలపక్ష నాయకుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి వారి మద్దతు లభిస్తోందని ఆయన అన్నారు. కనుక పోరాటాలపై ఉక్కు పాదంతో అణచాలని ప్రభుత్వం ఆలోచిస్తే అది మరింత ఉధృతమై ప్రభుత్వంపై ఆ ప్రభావం పడుతుందని ఆయన హెచ్చరించారు. సిపిఎం జాతీయ నాయకులు కె లోకనాథం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు స్వస్తి పలకాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.ఎఐటియుసి జాతీయ నాయకులు డి ఆదినారాయణ, స్టీల్ హెచ్ ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్య రామ్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రజాస్వామ్యయుతంగా కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న ఉద్యమాన్ని నివారించాలని యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లామని వారు అన్నారు. కానీ యాజమాన్యం ఎటువంటి స్పందన లేకుండా ఉండటం మంచిది కాదని ఒకసారి ఉత్పత్తికి అంతరాయం కలిగితే అది తీవ్ర నష్టాన్ని మిగులుస్తుందని వారు వివరించారు. కనుక సమ్మెను విరమించే పద్ధతిలో యాజమాన్యం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. స్టీల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అఖిలపక్షం కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు మహిళలు పాల్గొన్నారు.

## 38వ వార్డు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్:** నగరంలోని 38 వార్డులో స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు వార్డు టిడిపి అధ్యక్షుడు గోడి నరసింహచారి వినతి పత్రం అందజేశారు. వార్డులోని రహదారులు పున నిర్మించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. అలాగే వార్డులోని కమ్యూనిటీ హాల్స్, అభివృద్ధి చేస్తున్న విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపం అంశాలను వంశీ దిష్టికి తీసుకువెళ్లారు. టిడ్కోహూధ్ హూధ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

## ఎంఆర్‌సి భవనంలో పాఠ్య పుస్తకాలు సిద్ధం



**గరుగుబిల్లి,మే 24,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసేం దుకు పాఠ్యపుస్తకాలతో పాటు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ ను సిద్ధం చేయడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా సమగ్ర శిక్ష ఏ ఎం ఓ జి కోటేశ్వరరావు అన్నారు.మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనంలో పాఠ్యపుస్తకాల నిల్వలతో పాటు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ ను శనివారం పరిశీలించారు.ఈసంద ర్భంగా ఏ ఎం ఓ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అవసర మైన పాఠ్యపుస్తకాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు.ఈపరిశీల నలో మండల విద్యాశాఖ అధికారి (2)కె కొండలరావు, సి ఆర్ పి లు బోను రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది వాకాడ శారద, బంకురు రమణమ్మ, తదితరులు ఉన్నారు.

## ప్రజల కోసమే ప్రజా దర్బార్: ఎమ్మెల్యే జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, మే 24, మేజర్ న్యూస్:** ప్రజల సేవల కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే కి అందజేశారు. వెంటనే పరిష్కారం అయ్యేవి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. మిగతా కొన్ని వినతులను సంబంధిత శాఖ వారికి బదిలీ చేసి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

## 27న జరిగే యోగ భారీ అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలి




**బాడంగి, మే 24, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా, బాడంగి మండలంలో ఈనెల 27న ఉదయం 6:30 గంటలకు, సుమారు 500 మంది తో భారీ యోగా అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నాం అని దీనిని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శనివారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో మాట్లాడుతూ ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో యోగ మహత్యాన్ని వివరించి, ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని తెలియజేయడమే ప్రధాన లక్ష్యంగా ఉందని మండల అభివృద్ధి అధికారి అన్నారు సమావేశంలో ప్రతి శాఖ అధికారులచే తమ తమ విభాగాల నుండి సహకారాన్ని అందించాలని ర్యాలీ విజయవంతం కావడానికై ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు. అధికారులు ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వయంతో కలిసియోగా అవగాహనను ప్రజల్లో విస్తృతంగా వ్యాపింపజేయాలని ఆయన అన్నారు ప్రతి స్థాయిలో పరిశీలనాధికారులను నియమిస్తూ, అన్ని శాఖల సమన్వయంతో ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మండల అధికార యంత్రాంగం సక్రమ ప్రణాళికతో ఏర్పాట్లను ప్రారంభించిందని ఈ యోగా ర్యాలీ బాడంగి మండలంలో ఆరోగ్యవంతమైన జీవనశైలిపై చైతన్యం కలిగించే అరుదైన కార్య గా నిలవనుందని దానికి కావలసిన సాయ సహకారాలు మీరంతా అందించాలని ఆయన కోరారు

## తోటపల్లిలో వికసించిన బ్రహ్మకమలం పుష్పం



**గరుగుబిల్లి, మే 24,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామం లో బ్రహ్మ కమలం పుష్పం వికసిం చింది. గ్రామానికి చెందిన డోల్లు గౌరు నాయుడు ఇంటి ఆవరణలో బ్రహ్మ కమలం మొక్కను పెంపకం చేపట్టారు. ఈమేరకు శుక్రవారం అర్ధరాత్రి బ్రహ్మకమలం పుష్పం వికసించింది. బ్రహ్మకమలం అనేది హిందూ పురా ణంలో మరియు ఆయుర్వేదంలో ఒక పవిత్రమైన ఔషధ పుష్పం. బ్రహ్మ కమలం పుష్పంలు హిమాలయ పర్వతాలు మరియు ఉత్తరప్రదేశ్, బర్మా, టిబెట్ ,నేపాల్, తదితర ప్రాం తాల్లో కనబడుతుంది. బ్రహ్మ కమ లం పుష్పం సంవత్సరంకు ఒక సారి వికసిస్తుంది. బ్రహ్మకమల మును చూస్తే శుభం కలుగు తుందని విశ్వసిస్తారు. ఎక్కువగా బ్రహ్మకమల ములకు మంచు ప్రదేశాలు అను కూలము. అయితే ఈప్రాంతంలో బ్రహ్మకమలము పుష్పములు విక సిస్తుండడంతో చూసేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

## మరణించిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి



**గుమ్మలక్ష్మీపురం, మే 24 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాని శని వారం పరామర్శించారు. గు మ్మలక్ష్మీపురం మండలం లోని జర్న పంచాయతీ చిన వంకదార, రాయగడ జమ్మూ విలేజ్ లలో మరణించిన, కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈమె వెంట ఎంపీపీ కే. ధీనమయ్య,మండల నాయకులు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యోగాతో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కరరావు



**పార్వతీపురం/సీతానగరం, మే 24, మేజర్ న్యూస్ :** యోగతో ప్రతీ ఒక్కరు కు మానసిక ప్రశాంతత,సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు పేర్కొన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మే 21 నుంచి నెల రోజులు పాటు వివిధ యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు చెప్పారు. శనివారం స్థానిక ఎన్.జి.ఓ.హోమ్ లో 50 మంది వైద్య ఆరోగ్య సిబ్బందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీ నుంచి విచ్చేసిన యోగా గురు డా.నితిన్ నేతృత్వంలో వర్చువల్ విధానంలో మాస్టర్ ట్రైనీలకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21 వరకు యోగాంధ్రా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిందని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు యోగాలో మాస్టర్ ట్రైనీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా మన ప్రాచీన సంస్కృతి, యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్ లో ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అందువల్ల చిన్న వయసులోనే మధుమేహం, దృష్టి లోపం వస్తున్నాయని, దీని వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతోందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ యోగా చేయడం వల్ల రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉంటారని, అలసట ఉండబోదని ఉద్బోదించారు. ఈరోజు పాలకొండ, సాలూరులో కూడా సుమారు 60మంది మాస్టర్ ట్రైనీలకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, జిల్లా ఆయుష్ శాఖ అధికారి సుశీల, యోగా గురువు మోహన్ పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరంలో పిల్లలకు ఆటల పోటీలు



**గరుగుబిల్లి, మే 24, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా శని వారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంధా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు.

## ఘనంగా కోళ్ల రాంప్రసాద్ జన్మదిన వేడుకలు



**లక్కవరపుకోట, మే 24, మేజర్ న్యూస్:** ఎస్ కోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి భర్త టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అయినా కోళ్ల అప్పల బుచ్చి రాంప్రసాద్ జన్మదిన వేడుకలు శనివారం లక్కవరపుకోట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే లలిత కుమారి రాంప్రసాద్ ల స్వగృహంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి రాంప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అలా గజమాలతో అభిమానులు లలిత కుమారి రాంప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు కోళ్ల రాంప్రసాద్ సీనియర్ టిడిపి పార్టీ నాయకులుగా మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు తనుయూ డిగా ఎన్నో ఏళ్ల నుంచి ఇప్పటివరకు టిడిపి పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి పార్టీ కోసం కృషి చేస్తున్నారని లలిత కుమార్ కి అండగా ఉంటూ కార్యకర్తల నాయకుల బాగోగులు చూసుకుంటు వారి సంక్షేమ కోసంనిరంతరం కృషి అలోచించే మంచి వ్యక్తి అని ఇటువంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో సంతోషం గా జీవించాలని అభిమానులు నాయకులు కోరుకుంటూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో రక్త నాళాలు (వేరికోస్ వెయిన్స్)సమస్యల పరిష్కారం



**బొబ్బిలి, మే 24: మేజర్ న్యూస్:** ముందస్తు జాగ్రత్తలు, పరీక్షలు నిర్వహించటం వల్ల రక్త నాళాలు వాపు, పూడుకుపోవటం, రక్త ప్రసరణ జరగక పోవటం తదితర సమస్యల నుండి చికిత్సపొంది ఆరోగ్యంగా ఉండవచ్చని విశాఖ పట్నం అపోలో హాస్పిటల్ రక్తనాళాలు వ్యాధి నిపుణులు డాక్టర్ గణేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎన్ అర్ ఐ హాస్పిటల్ నందు బొబ్బిలి రోటరీ క్లబ్ ,ఆధ్వర్యంలో రక్త నాళాలు , రక్త రక్తహీనత వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ముందుగా డాక్టర్ మిదేలి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా 94 మంది రోగులకు ఉచితం గా వేస్క్యూలర్ డోప్ లర్ పరీక్షలు నిర్వహించి చికిత్స ను అందించారు. ఉచితం గా మందులను సరఫరా చేశారు. అలాగే రక్త సంబంధిత వ్యాధులు నిపుణులు డాక్టర్ లక్ష్మీ మిదేలి రోగులకు రక్తంలో ఇన్ఫెక్షన్, బ్లడ్ కాన్సర్, కామెర్లు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు ఉచితం గా మందులు పంపిణీ చేశారు. జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ బొబ్బిలి, పరిసర ప్రాంత ప్రజల కు పేద, మధ్యతరగతి వారికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని రోటరీ ఆధ్వర్యంలో అనేక వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే ఈనెల 25 ఆదివారం స్థానిక 5, 6 వార్డుల్లో ఉచిత థైరాయిడ్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఉచితంగా థైరాయిడ్ పరీక్షలు, మందులు అందిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రోటరీ అధ్యక్షులు ఎలెక్ట్ శ్రీ హరి, ఉపాధ్యక్షులు నాగ రాజువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### వాడి వేడిగా ఎల్ కోట

## మండల సర్వసభ్య సమావేశం



**లక్కవరపుకోట, మే 24 , మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండల సర్వసభ్య సమావేశం శనివారం వాడి వేడిగా జరిగింది ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యక్షత వహించిగా ఎంపీడీవో మండల అభివృద్ధి పనులు ఇతర సమస్య లకి సంబంధించి గత సమావేశంలో జరిగిన తీర్మానాలపై విశ్లేషించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పాల్గొన్న సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా అధికారులు సమాధానాలు ఇచ్చారు అధిక శాతం విద్యుత్ సమస్యలపై సభ్యులు ప్రశ్నలు సంధించారు దీనికి విద్యుత్ శాఖ నుంచి పాల్గొన్న జేఈ వెంకట సత్యం సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు ముఖ్యంగా గేదెలువాని పాలెం పంచాయతీ వేచలవానిపాలెంలో నిబంధనలుకు విరుద్ధంగా కేటగిరీ 2 మీటర్ మంజూరు చేశారని ఆ మీటర్ ద్వారా నిబంధన కు విరుద్ధంగా వేసిన అగ్రికల్చర్ బోర్ ని వినియోగించి మీటర్ పొందిన వ్యక్తి తనకు గల పొలానికి నీరు పెడుతున్నాడు అని వైసీపీ ప్రభుత్వం లో అక్కడ 250 మీటర్ లోపు బోరు తవ్వడం కారణంగా కరెంటు కనెక్షన్ అదికారులు ఇవ్వలేదు అని ఇప్పుడు కనెక్షన్ ఎలా ఇచ్చారని వేంటేనే చర్యలు తీజుకోవాలని ఎంపీపి సూచించారు అలాగే చందులూరు లో పంచాయతీ తీర్మానం లేకుండా అనేక పనులు చేస్తున్నారు అని ఆర్ %ഒ% బి రోడ్డు పై 60 లక్షలు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు తో సి సి రోడ్డు వేశారని ఇలాగే మరి కొన్ని పనులు అనుమతి లేకుండా చేస్తున్నారని సభ దృష్టికి తీసుకు వచ్చారు పి ఆర్ ఎ ఈ ఆర్ %ഒ%బి ఏ ఈ లు స్పందిస్తూ తాము ఎటువంటి అను మతులు ఇవ్వలేదు అని బిల్లులు కూడా చేయలేదని సభకు తెలిపారు అలాగే వైసీపీ పార్టీ సర్పంచ్ లు వున్నా చోట బిల్లులు పెట్టడం లో అధికారులు జాప్యం చేస్తున్నారని జమ్మదేవి పేట సర్పంచ్ సభలో ఆవేదన వ్యక్తం చేశారు కొత్తగా గృహాలు కావలసిన వాళ్లు స్థలాలు ఉంటే హౌసింగ్ డిపార్ట్మెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని హౌసింగ్ ఏ ఈ తెలిపారు ఇంటి స్థలం లేని వాళ్ళకి మూడు సెంట్లు ఇల్లు స్థలాలు ఇచ్చినందుకు ప్రభుత్వం పరిశీలన చేస్తుందని ఇప్పటికే ఇల్లు స్థలాలు ఇచ్చి ఇప్పటి వరకు ఇల్లు కట్టుకొని వాళ్ళ పట్టాలు రద్దుచేసి అర్హులకు మళ్ళీ మూడు సెంట్లు స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రెవిన్యూ అధికారులు ఆ పనిలో వున్నారన్నారు ఎన్ని సార్లు జనరల్ బాడీ లో కొన్ని సమస్యలు లేవనెత్తినా అధికారులు చర్యలు తీసుకొనప్పుడు సభకు రావడం ఎందుకు అని ఎంపీటీసీ యడ్ల కిషోర్ అన్నారు ఇలాగే ఉంటే ఇంక మీటింగ్ పెట్టడం వృధా అని మిగిలిన సభ్యులు అసహనం వ్యక్తం చేశారు ప్రభుత్వం అధికారం ఎవరిది అయినా రాజ్యాంగం స్ఫూర్తితో అందరం వ్యవహరించాలి అని ఎంపీపీ సభ లో అన్నారు ఈ సభలో అన్ని శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## షర్మిల ఉక్కుదీక్ష భగ్నం అప్రజాస్వామికం: చిన్నారావు



**గుమ్మలక్ష్మీపురం, 24, మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారంలో తొలగించిన 2 వేల మంది ఒప్పంద కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను పోలీసులు ఒక్కరోజులోనే భగ్నం చేయడం కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నరావు మండిపడ్డారు. ఈమెకు మండల కేంద్రం గుమ్మలక్ష్మీపురంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పంథాలో చేపట్టిన దీక్షను భగ్నం చేసి, షర్మిలారెడ్డిని బలవంతంగా విశాఖ నుంచి హైదరాబాదునకు హుటా హుటిన తరలించడం కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు 'నియంత పాలనకు'అద్దం పడుతుందని ఆయన దుయ్యబట్టారు. ప్రధాని మోది అండతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇటువంటి బల ప్రయోగాలకు ఒడిగడుతోందని, విజ్ఞులైన ప్రజలు, అభ్యుదయ వాదులు అంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాసించే చర్యలతో ఎన్నాళ్ళో అధికారాన్ని శాసించలేమనే సత్యాన్ని కూటమి ప్రభుత్వం గ్రహించాలని చిన్నారావు హితవుపలికారు.

## కామాక్షమ్మ దేవాలయం షష్టమ వార్షికోత్సవం కరపత్రాలు విడుదల



**విజయనగరం టౌన్ , మే 24 , మేజర్ న్యూస్:** బొండాడ వీధిలో వేంచేసియున్న శ్రీ మహాగణపతి కామాక్షమ్మ సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయం షష్టమ వార్షికోత్సవ కరపత్రాలు విడుదల చేశారు. శనివారం దేవాలయంవద్ద జరిగిన విలేఖరుల సమావేశంలో నూతనంగా ఎన్నికయిన పాలక మండలి అధ్యక్షులు నాగుమల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ శనివారం నుండి జూన్ 2 సోమవారం వరకు మూడురోజులు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించబడునని అన్నారు. 31వ తేదీన కామాక్షమ్మ మూల విరాట్టుకు పంచామృతాభిషేకములు, ప్రత్యేక పూజలు,ఆభరణములు అలంకరణ, ద్వాజారోహరణం, కలశ స్థాపన, జూన్ 1 ఆదివారం ఏకాంబేశ్వరస్వామికి అష్టోత్తర కలశ సహిత గ్రామోత్సవం, అమ్మవారికి సువాసినిలచే కుంకుమ పూజలు, 2వ తేదీన అమ్మవారికి 108మంది సువాసినిలతో కుంకుమార్చన ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడునని, సాయంత్రం 108చీరలతో శ్రీ కామాక్ష మ్మను అలంకరించడం జరుగుతుందని చెప్పారు. గౌరవ అధ్యక్షులు అప్పలబత్తుల సోమరాజు మాట్లాడుతూ మూడురోజులు భక్తులకు ఎటువంటి అసౌకర్యంలు కలగకుండా మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం భక్తులందరికి ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్టు, కావున భక్తులేల్లరు అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదములు పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాకినాడ రవి, కార్యదర్శి కందికుప్ప శేఖర్, సహాయ కార్యదర్శి కోసూరు మోహన్, కోశాధికారి ర్యాలి గౌతమ్ రావు, కందికుప్ప చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎండీయూ వ్యవస్థను రద్దు చేసినందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదములు




**లక్కవరపుకోట, మే 24 , మేజర్ న్యూస్:** మొబైల్ డెలివరీ యూనిట్ (ఎండీయూ) వ్యవస్థను రద్దుచేసి రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ పాత విధానంలో ఏపీ ప్రభుత్వం పున ప్రారంభించినందుకు అందుకుగాను తన వంతు కృషిని చేసినందుకు ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి ని శనివారం వారి క్యాంపు కార్యాలయంలో కలిసి కూటమి ప్రభుత్వానికి ఫ్యాషన్ డీలర్లు సంఘం తరపున ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకి చెందిన చౌకధరల దుఖాణదారుల సంక్షేమ సంఘం సభ్యులు.. పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పాత విధానానికి స్వప్తి చెప్పి కొత్త విధానం ద్వారా ఇంటింటికి సరుకులు పంపిణీ చేస్తామని చెప్పి తెచ్చిన వ్యవస్థ పూర్తిగా విఫలమైన కారణంగా కూటమి ప్రభుత్వం పాత విధానంలోనే సరుకులు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టిందని అప్పటి చేసిన ప్రభుత్వం తప్పిదాలను సరిదిద్దుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు ఇకనుంచి లబ్ధిదారులు ఒకే చోట సరుకులు తీసుకునే అవకాశం దొరుకుతుందని అని ఆమె అన్నారు ఎండిఓ ఆపరేటర్లు కొన్ని చోట్ల సక్రమంగా పనిచేయకపోవడం వల్ల లబ్ధిదారులు అనేక ఇబ్బందులు గురయ్యా వారిని అటువంటి ఇబ్బందులు ఇకనుంచి కార్డుదారులుకు ఉండవని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు...

## చౌకుబారు విమర్శలు మానుకోవాలి

### –డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ



**ఆమదాలవలస, మే 24, మేజర్‌న్యూస్:** వైకాపా సమన్వయకర్త చింతాడ రవికుమార్ టిడిపి పై లేనిపోని చౌకుబారు విమర్శలు మానుకోవాలని డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మినీ మహానాడు కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలతో కార్యక్రమం చేపట్టామని అనడం సమంజసం కాదని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశానికి మంచి ఆదరణ ఉన్న పార్టీ అని అన్నారు. గతంలో అధికారములో లేకపోయినప్పటికీ మినీ మహానాడుకు విశేష స్పందన వచ్చిందని అన్నారు. తెలుగుదేశం అధికారం చేపట్టి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వివరించారు. గత వైకాపా హయాంలో ఏ ఒక్క పథకాన్ని, అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శించారు. అందుకే గత ఎన్నికల్లో వైకాపాను ప్రజలు నమ్మలేదని, కేవలం 11 సీట్లతో సరిపెట్టుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రవికుమార్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. మీ ఉనికి కోసం లేనిది ఉన్నట్టు మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. టిడిపి పార్టీ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ అని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూర దృష్టితో అనేక పరిశ్రమలను రప్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న మంచి విజన్ ఉన్న నాయకుడని అన్నారు. బోర గోవిందరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే రవికుమార్ పై లేనిపోని ఆరోపణ చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇటీవల ఎమ్మెల్యే రవికుమార్ అమెరికా వెళ్లి అక్కడ ఉన్న అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు, ఎమ్మెల్యే రవికుమార్ అమెరికాలో పలు కంపెనీలు, పలు భూములు కొనుగోలు చేస్తున్నారని ఆరోపణలు చేశారని, అలాంటి ఆరోపణ చేసినప్పుడు బహిరంగ చర్చికు వచ్చి నిరూపించాలని సవాల్ విసిరారు. వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఉనికిను కాపాడుకోవడానికి ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విమర్శించే ముందు స్థాయిని బట్టి మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అంబల్ల రాంబాబు, రమణమూర్తి, బోనెల అప్పారావు, మురళీధర్, మీసాల రామారావు, తంగి గురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దాసునాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు...



**గార, మే 24, మేజర్‌న్యూస్:** జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు జన్మదినం సందర్భంగా ఆయన స్వగ్రామం పోలాకి మండలం బసివలస గ్రామంలో దాసునాయుడును కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించిన తెలుగు యువత కార్యదర్శి చెన్న రమణ, యస్సి సెల్ అధ్యక్షుడు ఇప్పాకుల రాజు, తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు మార్పు రాజీవ్, చీపురు దాలినాయుడు. దాసునాయుడు పుట్టినరోజు కానుకగా క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ టీం కు 5000 రూపాయలు బహుమతిగా అందజేసిన చెన్న రమణ. గార మండలం కొత్తూరు సైరిగాం పంచాయతీ పరిధిలోని రాఘవపురం లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.

## పిడుగు పాటుకు యువకుడి మృతి



**సంతబొమ్మాళి, మే 24, మేజర్‌న్యూస్:** మండలంలో పెద్ద కేశినాయుడుపేటకు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన యువకుడు మోర్చి లక్ష్మీపతి( శివాజి) (26) పోర్టు రహదారి పనులలో భాగంగా టెక్కలి సమీపంలో పనిచేస్తుండగా శనివారం అతని సమీపంలో పిడుగుపడి మృతి చెందాడు. ఈ సంఘటన జరిగిన వెంటనే సహచరులు టెక్కలి జిల్లా ఆసుపత్రి కు తీసుకువెళ్లారు అయినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని గ్రామస్తులు తెలిపారు. చేతికి అందిన కుమారుడు ఇలా విగత జీవిగా కనిపించడంతో తండ్రి వెంకటరావు, తల్లి నారాయణమ్మ బోరున విలపించారు. దింతో పెద్ద కేసునాయుడుపేట విషాద ఛాయలు అలముకున్నాయి. గత కొంతకాలంగా పోర్టు పనుల కాంట్రాక్టర్ వద్ద ఎర్త్ వర్క్ మిషన్ కు హెల్పర్ గా లక్ష్మీపతి( శివాజి) పనిచేస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం

### : వైసీపీ పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి



**పలాస, మే 24, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో గల 19 వ వార్డు సూది కొండ లో కొండమ్మ తల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 19 సోమవారం నుంచి శుక్రవారం వరకు జరిగాయి. సూదికొండ పరిసర ప్రాంత యువకులు కొండమ్మతల్లి ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) తరుపున 5 క్రికెట్ జట్లుగా ఏర్పడి క్రికెట్ టోర్నమెంట్ లో తలపడ్డారు. కొండమ్మ తల్లి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ విజేతలకు 19 వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు గోపి, జోగ తిరుపతి రావు శనివారం బహుమతులను అందజేశారు. గత 5 రోజులుగా నిర్వహించిన సూదికొండ ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఫైనల్ మ్యాచ్ నిర్వహించి విజేతలకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు అందించడం జరిగిందని, ఆ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి, వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి తెలిపారు.

## సేవే లక్ష్యంగా ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్...

- తల్లిదండ్రుల పేరిట సామాజిక సేవ..
- చల్లని మజ్జిగతో ప్రజల వేసవి దాహార్తికి ఉపశమనం
- మార్పు విజయ్ కుమార్ దాతృత్వం



**నరసన్నపేట, మే 24, మేజర్‌న్యూస్:** సామాజిక సేవే లక్ష్యంగా తల్లిదండ్రుల పేరిట ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న నరసన్నపేట పట్టణానికి చెందిన మార్పు విజయ్ కుమార్. ప్రజలకు తన వంతు ఏదో చేయాలనే లక్ష్యంతో, సామాజిక స్పృహతో గత కొన్నేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్థానిక రిజిస్టర్ కార్యాలయం, కోర్టు, తహసిల్దార్ కార్యాలయాల పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమం, గాంధీ విగ్రహం ఏర్పాటు, పాడైన రోడ్లను బాగు చేయించడం నిర్వహించడం, అనాధ మృతదేహాలను, జంతు కళేబరాల సొంత ఖర్చులతో అంత్యక్రియలను నిర్వహించడం. పేదలు, బడుగు, బలహీన వర్గాల వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం, ప్రమాద సమయంలో తామున్నామనే భరోసా కల్పించడం, ఆపదలో ఆదుకోవడం దినచర్యగా పెట్టుకుని తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న మార్పు విజయకుమార్ దాతృత్వానికి నరసన్నపేట పట్టణంలోని పలువురు అభినందిస్తున్నారు.

**చక్కని చిక్కని మజ్జిగ పంపిణీ::** నరసన్నపేట పట్టణంలో స్థానిక పాత బస్టాండ్ శివాలయం వద్ద వేసవి మొదలైన నాటినుండి ప్రతిరోజు చక్కని చిక్కని మజ్జిగను ప్రయాణికులకు బాటసారులకు అందిస్తూ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. సుమారు రోజుకు 6000 రూపాయల వరకు ఈ చలివేంద్ర నిర్వహణకు ఖర్చు చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం నుండి వాటికి అవసరమైన ఏర్పాట్లను నిర్వహిస్తూ చల్లని మజ్జిగ పంపిణీలో భాగస్వాములవుతున్న మార్పు విజయకుమార్ సేవా దృక్పథానికి ప్రయాణికులు, పట్టణ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు. పిలిచి మరీ చల్లని మజ్జిగ అందించడంతో, బస్సు, ఆటోలలో ప్రయాణిస్తున్నల ప్రయాణికుల దగ్గరకు తీసుకువెళ్లి మరీ తాగినంత చల్లని మజ్జిగ అందిస్తున్నారు. నరసన్నపేట శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు వెంకటేశ్వర ఆలయం వద్ద భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజూ వేలాది రూపాయలు ఖర్చులను భరిస్తూ వేసవి తాపాన్ని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమంతో సాగుతున్న ఈశ్వర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్ మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుందాం...

## ఉద్యోగం చేస్తూ ఉన్నత చదువులు




**ఆమదాలవలస రూరల్, మే 24, మేజర్‌న్యూస్:** పాలిటెక్నిక్ విద్యతో ఉపాధి పొందుతూ ఉన్నత విద్యాభ్యాసం చేసుకోవచ్చునని అందుకు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయని డాక్టర్ రెడ్డీస్ మేనేజర్ మహేష్ బాబు తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యతో తనకున్న అనుభవాన్ని మెకానికల్ ఈసీఈ విద్యార్థులతో పంచుకున్నారు. టీవీఎస్ ట్రైనింగ్ అండ్ సర్వీసెస్ మేనేజర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఉపాధి అవకాశాలపై పలు సూచనలు చేశారు. పాలిటెక్నిక్ కోర్సులతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు దక్కించుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.గోపి అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవాలు జరుపుకోవటం శుభపరిణామని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా జర్మనీలో మినీ మహానాడు.

- హాజరైన పలాస ఎమ్మెల్యే దంపతులు.
- చిన్నారులతో సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు.



**పలాస, మే 24, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మినీ మహానాడు కార్యక్రమం శనివారం జర్మనీలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి హాజరయ్యారు. ముందుగా ఆంధ్రుల ఆరాధ్య దైవంగా భావించే దివంగత నేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి దీపాలు వెలిగించి మహానాడు వేడుకలు జర్మనీ దేశం లో ఘనం గా మొదలుపెట్టారు. ఆంధ్ర ప్రదేశ్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అభినందనలు మరియు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సందేశం వినిపించారు. తీర్మానాల్లో బాగంగా పుల్వామా అమరవీరులకు నివాళులు అర్పించి, చంద్రబాబు పి–4 మీద ఆంధ్ర రాష్ట్రానికి చేయూత, కూటమి విజయం పై హర్షం, జర్మనీ మరియు చుట్టు పక్కల దేశాల్లో నివసిస్తున్న తెలుగు వారికి ఆపద సమయంలో అందుబాటులో ఉంటామని తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ముఖ్య అతిధులుగా పలాస శాసన సభ్యురాలు హాజరైన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ప్రవాస భారతీయుల స్ఫూర్తి, సుమారు 12 లక్షలు మంది ఎన్నికల సమయంలో స్వదేశానికి వచ్చి ఆంధ్ర రాష్టం లో పార్టీ కి ప్రచారం చేసి రాష్ట్ర పునర్నిర్మాణానికి కంకణం కట్టిన వారికి అభినందనలు తెలియచేశారు. గుంటూరు ఏఎంసీ పూర్వ చైర్మన్ మన్నవ సుబ్బారావు తెలుగుదేశంపార్టీ, ఎన్ టి ఆర్ నేపద్యం, చంద్రన్న దూర దృష్టి, నారా లోకేష్ యువ నాయకత్వం మీద మాట్లాడారు. పవన్ కుర్రా, శ్రీకాంత్ కుదిటిపూడి, నరేష్ కోనేరు, వంశీ దాసరి, తిట్టు మద్దిపట్ల, సుమంత్ కొర్రపాటి, వెంకట కంద్ర, మరియు శివ నిర్వహణలో జర్మనీ మహానాడు జరిగింది. చిన్నారుల సాంప్రదాయ నృత్యాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం హుషారుగా సాగింది. అతిధుల సత్కారంతో కార్యక్రమం ముగిసింది.

## రిటర్నింగ్ అధికారి అధ్యక్షతన రాజకీయ పక్షాల సమావేశం..

**- అధికార పార్టీకి మాత్రమే పిలుపు**

**- ప్రతిపక్షాలకు అందని పిలుపు**



**నరసన్నపేట, మే 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి,ఆధ్వర్యంలో నిర్వహించిన పొలిటికల్ పార్టీల సమావేశంలో పాల్గొని నియోజకవర్గంలో గల బూత్ పరిధిలో ఓటర్లు సమస్యలను వివరించి సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆర్ వో కి విజ్ఞప్తి చేసిన టీడీపీ నాయకులు, నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన , పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్,రొనంకికృష్ణంనాయుడు,పార్లమెంట్ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు ,మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ , పట్టణపార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు , వార్డ్ సభ్యులు గోలివి రామారావు , నాలుగు మండల అసిస్టెంట్ ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాలకు అందని ఆహ్వానం ::** నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో ఆర్వో అధ్యక్షతన నిర్వహించిన రాజకీయ పక్షాల సమావేశాలకు ప్రతిపక్ష పార్టీలకు ఎటువంటి పిలుపు అందడం లేదని, గత నాలుగైదు సమావేశాల నుండి తమకు ఎటువంటి ఆహ్వాన సమాచారము తహసిల్దార్ కార్యాలయం నుండి అందడం లేదని రాజకీయ పక్షాల నేతలు తెలియజేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే సమావేశాల వివరాలు గానీ సమాచారం గానీ మీడియా ప్రతినిధులకు అందించేందుకు తాహసిల్దార్ కార్యాలయ వర్గాల సుముఖత చూపడం లేదు. కార్యాలయంలో నిర్వహించే వివిధ సమావేశాల వివరాలను ప్రజలకు తెలియజేయడంలో కార్యాలయ వర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, గతంలో సమాచార వివరాలను పత్రిక విలేకరులకు అందజేసేవారని, ప్రస్తుతం వాటికి భిన్నంగా ఎటువంటి సమాచారాన్ని అందించడం లేదని పలువురు పత్రికా ప్రతినిధుల వ్యాఖ్యానించారు.

## జర్మనీలో జరుగుతున్న మహానాడు లో పలాస ప్రాంతీయులు

**- ఎమ్మెల్యే శిరీష ను కలిసిన వెదుళ్ళ ప్రశాంత్ దంపతులు**



**పలాస, మే 24, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.ఇందులో భాగంగా ఈ నెల 24,25 న అనగా శనివారం,ఆదివారం జర్మనీ లో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించుంతున్నారు.మినీ మహా నాడులో పాల్గొనేందుకు ఎమ్మెల్యే గౌతు శిరీష,నియోజకవర్గ సమన్వయ కర్త వై.వెంకన్న చౌదరి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.పలాస నియోజకవర్గానికి చెందిన వెదుళ్ళ ప్రశాంత్ దంపతులు జర్మనీలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొని పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష ను గౌరవ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. జర్మనీలో తెలుగు వారి ఆత్మ గౌరవం చాటిచెప్పిన వెదుళ్ళ శ్రీకాంత్ దంపతులకు ఎమ్మెల్యే గౌతు శిరీష వారికి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే ను కలిసిన నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్



**పోలాకి, మే 24, మేజర్‌న్యూస్:** కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ (CI) గా భాధ్యతలు స్వీకరించిన యం. శ్రీనివాసరావు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణనే ధ్యేయంగా పని చేయాలని పోలీసులంటే ప్రజలకు నమ్మకం పెరగాలని అని అన్నారు. సర్కిల్ పరిధిలోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఆ సాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## రేషన్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు సరఫరా

**సరైన విధానం మండల జనసేన**



**కొయ్యూరు, మే 24, మేజర్‌న్యూస్:** చౌక ధర దుకాణాల ద్వారా రేషన్, నిత్యవసర సరుకులు సరఫరా చేసినప్పుడే లబ్ధిదారులకు అనువుగా ఉంటుందని, నెలలో 15 రోజులు రేషన్, నిత్యవసర సరుకులు తీసుకునే అవకాశం కార్డ్ హోల్డర్లకు కలుగుతుందని, మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్ణయాన్ని సమర్థిస్తూ కొయ్యూరు మండల జనసేన నాయకులు శనివారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఏజెన్సీ గ్రామాలలో మొబైల్ వాహనాల ద్వారానే రేషన్ సరఫరా కొనసాగించాలని అరకు మాజీ ఎంపీ గుడ్డేటి మాధవి ఇచ్చిన పత్రికా ప్రకటనను వ్యతిరేకిస్తూ, మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్ణయాన్ని సమర్థిస్తూ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణరావు, గౌరవ అధ్యక్షుడు సాగిన బుజ్జిబాబు, ప్రధాన కార్యదర్శి గూడెపు శేషుబాబు , కార్యనిర్వహణ కార్యదర్శి పీటా సుధీర్ సైయుక్త ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రకటన ద్వారా ఇలా వివరించారు. జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని , 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు దివ్యాంగులకు మాత్రం డోర్ డెలివరీ చేస్తాననీ మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్ణయం తీసుకోవడం అభినందనదాయకమన్నారు. 29వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైసీపీ సర్కార్ ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసిందనీ, 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం 1860 కోట్లు వృథా చేశారన్నారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని, ఐవీఆర్ఎస్ సర్వేలో తేలిందన్నారు. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీ తనం లేదనీ, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదనీ పరిస్థితిని ఎద్దేవా చేశారు. అవినీతి కారణంగా వందల క్రిమినల్ కేసులు వాహనాల ఆపరేటర్‌లపై నమోదయ్యాయన్నారు. చౌకదుకాణాలు ప్రతినెల 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయనీ, దుకాణాల ద్వారా రేషన్, నిత్యవసర సరుకులు సరఫరా విధానాన్ని సమర్థించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతాం అన్న వాగ్దానాలను తుంగలో తొక్కి , వాహనాల రేషన్ సరఫరా ద్వారా సరుకులు ఎటు వెళుతున్నాయో తెలియనీ పరిస్థితి అన్నారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేల చొప్పున పౌర సరఫరా శాఖ చెల్లిస్తోందని, 442 మంది ఉపాధి కోల్పోతున్నారని చెబుతున్నారు. జి.ఓ 3 నంబర్ రద్దు చేసిన మీ ప్రభుత్వం వల్ల ఎంతమంది ఎంప్లాయిమెంట్ కోల్పోయారో లెక్క చెప్పాగలరో అంటూ ప్రశ్నించారు. మీ కపట ప్రేమ గిరిజనుల మీద ఎంత చూపిన ప్రయోజనం లేదని, ఇప్పటికైనా ప్రజలకు నిజమైన సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి ఏ విధంగా కల్పించాలి అన్న దానిపై దృష్టిసారించి ముందుకు వెళితే విలువలు నిలబెట్టుకున్న వారు అవుతారనీ హితవు పలికారు. గతంలో జనసేన పార్టీ తరపునుండి పలు పర్యాయములు అనేక గిరిజన సమస్యలపై ప్రశ్నించినప్పటికీ, గిరిజన నియోజకవర్గ ఎంపీగా ఏనాడూ మీరు స్పందించలేదని, నేడు డిపోల ద్వారా రేషన్ సరఫరా చేయడం వలన సమస్య లేకపోయినప్పటికీ , పార్టీ పరంగా కల్పించుకొని మాట్లాడటం మీ స్థాయిని తగ్గించుకున్నట్లుగా అవుతుందని జనసేన కొయ్యూరు మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణరావు, గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జిబాబు , ప్రధాన కార్యదర్శి గూడెపు శేషుబాబు, కార్యనిర్వహణ అధ్యక్షులు పీటా సుధీర్ బాబు ప్రకటన ద్వారా గుర్తు చేశారు.

## యోగాంధ్ర మాసోత్సవాన్ని విజయవంతం చేయండి



**చింతపల్లి, మే 24, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర మహోత్స వాల కార్యక్రమంను విజయ వంతం చేయాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు ఎస్ వి శ్రీనివాసరావు అన్నారు. యోగాంధ్రా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాస్థాయి లో ట్రైనర్స్ ఆఫ్ ట్రైనర్స్ (యోగ) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరములో యోగ మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ కు యోగ శిక్షణ నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, డాక్టర్ విజయ్ ,చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన వ్యా యామ ఉపాధ్యాయు లు ( ఎంపిక చేయబడిన యోగ మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్), లంబసింగి వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్ తర్ఫీదులో మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ (యోగ) శిక్షణ పొందారు. గత నెల 27 నుండి ఈ నెల 31 వరకు మండల స్థాయిలో యోగా మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన యోగ ట్రైనర్స్ కు యోగా శిక్షణ నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో తెలిపారు. అనంతరం గ్రామస్థాయిలో యోగ ట్రైనర్స్ ఆధ్వర్యంలో జూన్ 3 నుంచి 18 వరకు మూడు దశ (పేజ్) లలో జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## అవొపా ఆధ్వర్యంలో వధూవరుల పరిచయ వేదిక



**విజయనగరం టౌన్ , మే 24, మేజర్ న్యూస్:** జిల్లా ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫైషనల్స్ అసోసియేషన్ (అవొపా) ఆధ్వర్యంలో వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ తెలియజేసారు. శనివారం సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 20వ తేదీన వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం వివాహంలు జరుగుటకు అనేక ఆటంకము లేర్పడుతున్నాయని, వాటిని అధిగమిస్తూ ఈ పరిచయ వేదిక అందరికి మేలు చేకూరాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యదర్శి తవ్వా మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం ఈ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు గుంటూరు, విజయవాడ, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలో ఒకేసారి పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరుయ్యారు.

## మరో రెండు రోజుల్లో ఏపీని తాకనున్న రుతుపవనాలు

**విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్:** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళలో ప్రవేశించాయని, రెండు మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు.ఈసారి ఎనిమిది రోజులు ముందుగానే కేరళలో ప్రవేశించాయని, గతంలో ఇలానే మే 23, 2009 న రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయని వివరించారు. తూర్పుమధ్య అరేబియా సముద్రంలో దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలోని వాయుగుండం గడిచిన 6 గంటల్లో 5 కి.మీ వేగంతో తూర్పు వైపుకు నెమ్మదిగా కదులుతుందన్నారు.ఇది రత్నగిరి సమీపంలో దక్షిణ కొంకణ్ తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు తెలిపారు. మంగళవారం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 40-50కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటినుంచే ఉద్యానవన రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## వృద్ధమహిళను ఢీకొన్న గూడ్స్ రైలు



**డుంబ్రిగుడ, మే 24, మేజర్‌న్యూస్:** మండలంలోని కురిడి రైల్వే ఎల్ సి గేట్ సమీప ట్రాక్ లోని గుర్తు తెలియని వృద్ధ మహిళ నడిచి వెళుతుండగా గూడ్స్ రైలు ఢీ కొట్టిందని విజయనగరం జి ఆర్ పి ఎస్ ఎస్సై బాలాజీ రావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కురిడి రైల్వే ట్రాక్ లో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని గిరిజన వృద్ధ మహిళ ట్రాక్ పై నడిచి వెళ్తుండగా గూడ్స్ రైలు ఢీకొట్టడంతో మృతి చెందింది అన్నారు. గుర్తుతెలియని మహిళ వృద్ధురాలి వయస్సు 65 ఏళ్లు ఉండొచ్చని ఆయన చెప్పారు. మృతురాలు గుర్తుకు ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మన్నారు.

## యువత మత్తు పదార్థాలను దూరంగా ఉండాలి

: ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ సి ఐ కూర్మారావు.



**చింతపల్లి, మే 24, మేజర్‌న్యూస్:** యువత మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలని స్థానిక ప్రోహిబి షన్,ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్ పెక్టర్ జే కూర్మారావు అన్నారు.నవోదయం 2..0 కార్యక్రమం లో భాగంగా చింతపల్లి,గూడెం కొత్త వీధి మండలాలలో ఆ శాఖ సిబ్బంది తో కలసి పలు గ్రామాల్లో పర్యటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం అసరాడ గ్రామంలో గ్రామస్తుల తో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత మత్తు పదార్థాలను దూరం ఉండాలన్నారు. నాటుసార తయారీ, క్రయ విక్రయాలు ,గంజాయి సాగు, అక్రమ రవాణా వంటి కార్యక్రమా లకు పాల్పడి ,తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఈ సందర్భంగా ఆయన యువతకు సూచించా రు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్ పెక్టర్ రాంబాబు,హెడ్ కానిస్టేబుల్ రమేష్ తో పాటు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎం డి యు ఆపరేటర్ల పొట్ట కొట్టిన కూటమి ప్రభుత్వం



**డుంబ్రిగుడ, మే 24, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామంలో ఇంటింటికి రేషన్ అందించే ఎండియు ఆపరేటర్లకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసి వారి పొట్ట కొట్టి నడిరోడ్డున పడేసిందని మండల ఎంపిపి బాకా. ఈశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రేషన్ దారుడికి, అంగన్వాడి కేంద్రాలకు, పాఠశాలలకు, బియ్యం తదితర నిత్యవసర సరుకులు అందజేస్తున్న ఎం డి యు ఆపరేటర్లకు కక్షపూరితంగా తొలగించడం అన్యాయమని ఆమె చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 20021 మంది ఎం డి యు జీవితాలు రోడ్డున పడ్డాయి అన్నారు. ఎం డి యు వాహనాల ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న ఆపరేటర్ల పై 20 నెలలు గడువు ఉండగానే ఈనెల 17వ తేదీన వారిని తొలగించే జీవో విడుదల చేయడం అన్యాయమని ఆమె తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్లకు నిత్యవసర సరుకులు అందించే లక్ష్యంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎండియులను నియమిస్తే ఓర్వలేని రాజకీయ కుట్ర చేస్తుందని ఆమె విమర్శించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఆపరేటర్లకు విధుల్లోకి తీసుకొని కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు.

## దోమల మందు పిచికారి పనులు



**చింతపల్లి, మే 24, మేజర్‌న్యూస్:** మండలం లోని పి.రేగళ్ళ గ్రామం లో దోమల మందు పిచికారి (స్ప్రేయింగ్) పనులు జరుగు తున్నాయని, లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ అధికారి కే.బాలయ్య సబ్ యూనిట్ అధికారి బి చిట్టిబాబు తెలిపారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో స్ప్రేయింగ్ పనులు పూర్తయ్యాయని, మరికొన్ని గ్రామాలలో పూర్తి కావలసి ఉందని వారు అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన గ్రామాలలో మొదటి విడత ఏ. సి. ఎం. 5% పిచికారి పనులు (స్ప్రేయింగ్ ) నిర్వహించుతున్నట్లు వారు తెలిపారు..ఇందులో భాగం గా శనివారం లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని.పి రేగళ్ళ గ్రామంలో దోమల మందు పిచికారి (స్ప్రేయింగ్) పనులు జరుగు తున్నా యని, ఈ స్ప్రేయింగ్ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు స్ప్రేయింగ్ సిబ్బందికి దోమల మందు పిచికారి పనులపై పలు సూచనలు ఇవ్వడం జరిగింద న్నారు. ప్రతి గృహంలోగల ఇంటి లోపల, పూర్తిగా స్ప్రేయింగ్ చేయాలని సిబ్బంది సూచించినట్లు ఆయన తెలిపారు అదే క్రమంలో స్ప్రేయింగ్ పనులకు సంబంధించి, సంబంధిత గృహ యజమానులతో పాటు గ్రామస్తులు, స్ప్రేయింగ్ పనులు చేయుచున్న సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భం గా వారు కోరారు. ఈ నేపథ్యంలో దోమల మందు పిచికారి చేసిన గోడలపై అలకడం ,సున్నం వేయడం వంటి పనులు చేయరా దని ఈ సందర్భంగా గృహ యజమా నులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తో పాటు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రేషన్ అందించే ఎండియు వాహనాలను యధావిధిగా కొనసాగించాలి



**చింతపల్లి, మే 24, మేజర్‌న్యూస్:** ఇంటింటికి రేషన్ అందించే ఎండియు లను యధావిధిగా కొనసాగించాలని తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి, వైకాపా నాయకు డు బాబురావు దంపతులు అన్నా రు. శనివారం వారు మాట్లా డుతూ వైకాపా ప్రభుత్వంలో ఇంటింటి కి రేషన్ అందించాలనే లక్ష్యం తో ఎం డి యు వాహనాలను అందు బాటు లోకి తీసుకువచ్చి ఇంటింటికి రేషన్ అందించడం జరిగిందన్నారు. అటు వంటి ప్రజా ఉపయోగకరమైన పథకాలను తొలగించడంపై ప్రస్తుత ప్రభుత్వం పునరాలోచన చేయాల న్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పరిపాలన అనే లక్ష్యంతో పథకాలను రూపొందిస్తే కూటమి ప్రభుత్వంలో వాటిని నిర్వీర్యం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎం డి యు వాహనాల ద్వారా కాకుండా డి ఆర్ డిపోలు ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించ డం వలన రేషన్ లబ్ధిదారులు డి ఆర్ డిపోల వద్ద క్యూ కట్ట వలసిన పరిస్థితులు రానున్నా యని దీనివలన రేషన్ లబ్ధిదా రులు ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటువంటి దుందుడుకు నిర్ణయాలు చేయకుండా కూటమి ప్రభుత్వం ఎండియు ల రద్దు విషయాన్ని మరో మారు పునరాలోచన చేయా లని ఈ సందర్భంగా వారు కోరారు.

## రోడ్డు ప్రమాదం లో వాహనదారుడు మృతి



**నందిగాం, మే 24, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం కొత్త అగ్రహారం జాతీయ రహదారిపై పలాస నుంచి టెక్కలి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు ఆకస్మికంగా యు టర్న్ తీసుకోవడంతో అదే మార్గంలో వస్తున్న కారు ఢీకొట్టింది ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మరణించాడు.వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అరకులోయ మండల టిడిపి అధ్యక్షుడిగా మహదేవ్



(మండల టిడిపి అధ్యక్షుడు మహాదేవ్)

**అరకులోయ, మే 24, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అరకులోయ మండలశాఖ అధ్యక్షుడుగా లోక్కోయి. మహదేవ్ నియమితులయ్యారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆయనను మండల పార్టీ అధ్యక్షుడిగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర నియమించారు. తెలుగుదేశం పార్టీ మండలశాఖ అధ్యక్షుడిగా నియమితులైన లొక్కోయి.మహదేవ్ గతంలో టిడిపి కార్యదర్శిగా,పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పనిచేశారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న లోక్కోయి. మహాదేవ్ కు మండల పార్టీ బాధ్యతలు అప్పగించడంతో ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మహాదేవ్ ను కలిసి శనివారం అభినందించారు.ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర విలేకరులతో మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల ఆదేశాల మేరకు అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గంలో మండల పార్టీ అధ్యక్షుల నియామకాలు చేపట్టామన్నారు. అరకులోయ మండలానికి లొక్కోయి. మహదేవ్,అనంతగిరికు సివేరి.సుబ్బారావు, డుంబ్రిగుడకు కిల్లో. ఆనందరావు,హుకుంపేటకు శతక బొంజుబాబు, పెదబయలుకు వెచ్చంగి. కొండయ్య లను పార్టీ అధ్యక్షులుగా నియమించి నట్లు ఆయన తెలిపారు.కాగా! మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన గిరిజన నాయకులంతా నియోజకవర్గ ఇన్చార్జి ఎస్. దొన్ను దొరకు,జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా. శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా సివేరి. సుబ్బారావు నియమితులు కావడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు, శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి చంద్రబాబు, లోకేష్ జై అంటూ,ఎస్.దొన్ను దొర జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

## అరకులోయ ఎమ్మెల్యేకు అనారోగ్యం



(ఎమ్మెల్యే కు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్న డాక్టర్)

**అరకులోయ, మే 24, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం అనారోగ్యంతో బాధపడుతున్నారు.గత రెండు రోజుల నుంచి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఎమ్మెల్యే ఇంటికే పరిమితమయ్యారు.ఇటీవల కాలంలో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే తీవ్ర అస్వస్థతకు గురై మంచం పట్టినట్టు తెలుస్తోంది.ఆరోగ్యం మెరుగ్గా లేకపోవడం వల్ల ఎమ్మెల్యే సాధారణ వ్యక్తి మాదిరిగానే వైద్య విధాన పరిషత్ అరకు లోయ ఏరియా ఆసుపత్రికి వెళ్లి శనివారం వైద్య పరీక్షలు చేయించుకున్నారు.బిపి,రక్త పరీక్షలు జరిపించుకున్న ఎమ్మెల్యే టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు.వైద్యుల సలహాలు పాటించి విశ్రాంతి తీసుకుంటే త్వరితగతిన ఆరోగ్యం కుదుట పడుతుందని వైద్య అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు.ఎమ్మెల్యే రేగం. మత్స్య లింగం అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు, పాత్రికేయులు,వర్తకులు విద్యార్థులు,గిరిజనులు ఆయనను కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యాన్ని నూరిపోస్తున్నారు.

## మండల కార్యాలయాల్లో యోగాంధ్ర అవగాహన కార్యక్రమం



**నరసన్నపేట, మే 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల తహసిల్దార్ కార్యాలయము, మండల పరిషత్ కార్యాలయలలో శనివారం మాకివలస ఆయుష్ వైద్యులు డాక్టర్ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో యోగాంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ ప్రత్యేకతను వివరిస్తూ, అందరి ఆరోగ్యానికి యోగ దివ్య ఔషధమని ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని, యోగ ఆరోగ్యప్రదాయనిగా నిలుస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ నిర్వహణకు అధిక ప్రాధాన్యతలిస్తున్నాయని , దానిలో భాగంగా ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ సీతామహాలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొని కార్యాలయాల సిబ్బంది చేత యోగాసనాలు వేయించారు.

## మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం



**మెలియాపుట్టి, మే 24, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టిలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగులు సీట్లు భర్తీకి ఈనెల 30 లోపు పాఠశాలకు వచ్చి దరఖాస్తులు అందించాలని ప్రిన్సిపాల్ ఎం.రాధాకృష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బాలికలకు 3,బాలురకు 5, సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరం HEG గ్రూపులో బాలురకు 15, బాలికలకు 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తులు ఈ నెల 30వ తేదీలోగా ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బందికి దరఖాస్తులు అందించాలన్నారు. వచ్చే నెల జూన్ 2వ తేదీన మెలియాపుట్టిలో కౌన్సెలింగ్ ఉంటుందని అన్నారు. పూర్తి వివరాలకు మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో సంప్రదించాలని కోరారు.

## ఐ వి ఎఫ్ కేంద్రాలు తనిఖీ



**శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో గల రీ జాయిస్ ఫెటి లిటీ హాస్పిటల్ ,a1 హాస్పిటల్, జేమ్స్ హాస్పిటల్ హాస్పిటల్ లో గల ఏ ఆర్టి లెవల్ 2 (ivf సెంటర్) ఆసుపత్రులను డిప్యూటీ dmdho మేరీ కేత్రిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నమోదవుతున్న ఐవీఎఫ్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పర్యటనలో డిప్యూటీ డెమో వెంకటేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేషన్ విజయలక్ష్మి ఉన్నారు.

# స్థల పరిశీలన




**మెలియాపుట్టి, మే 24, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలో ఓం శాంతి భవనం నిర్మాణానికి స్థలము కేటాయించాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ఓం శాంతి అక్కయ్యలు వినతిపత్రం అందజేశారు. పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆదేశానుసారం శనివారం మెలియాపుట్టిలో ఓం శాంతి భవనం నిర్మాణము కొరకు అవసరమైన స్థలాన్ని తాసిల్దార్ బి.పాపారావు పరిశీలించారు. ఆయనతో పాటు టిడిపి యువనేత బసవ పరమేశ్వర రెడ్డి ,,సీనియర్ అసిస్టెంట్ జగన్ మోహన్ రావు,రెవెన్యూ సిబ్బంది,ఓం శాంతి అక్కయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

## సారా రహిత గ్రామంగా మూలనేలబొంతు



**మెలియాపుట్టి, మే 24, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం మూలనేలబొంతు గ్రామాన్ని నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకోవడం జరిగిందని దత్తత అధికారి నరసన్నపేట ఎక్సైజ్ శాఖ సీఐ ఎస్పీ రమణమూర్తి తెలిపారు. శనివారం గ్రామంలో సర్పంచ్ ఆరుద్ర, గ్రామ కమిటీ సభ్యులు నడుమ గ్రామంలో సారా అమ్మకాలు గానీ, బట్టీలు గానీ ఏర్పాటు చేయడం లేదని ప్రకటించారన్నారు. రహిత గ్రామ ముగా తీర్చిదిద్దినందుకు ఆయన గ్రామస్తులకు అభినందనలు తెలియజేశారు.

### వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి

## స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత



**శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్:** కల్లేపల్లి పంచాయితి మోఫస్ బందర్ గ్రామంకు చెందిన స్రవంతి (వయస్సు 7 సంవత్సరాలు), పాప బోన్ మారో క్యాన్సర్ తో బాధపడుతుంది. ట్రీట్మెంట్ ను విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్ లో తీసుకుంటుంది. వీరు రజక వృత్తిదారులు మరియు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఎటువంటి ఆదాయ వనరులు లేవు. ఈ అమ్మాయికు Bone Transplant Surgery చేయాలి. ఇందుకు గాను సుమారు ఇరవై అయిదు లక్షలు ఖర్చు అవుతుంది అని డాక్టరు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసారు 10 లక్షలు మంజూరు అయ్యింది కానీ మిగతా డబ్బుకోసం దాతల సహాయం కోరుతున్నారు. విషయం తెలిసిన వెంటనేసిక్కోలు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎంక్వయిరీ చేయగా నిజం అని తెలిసింది.. .. పాప వైద్యం కోసం మన సంస్థ తరఫున మెరైన్ పోలీస్ ఎస్ఐ మహాలక్ష్మి చేతుల మీదుగా 20,000/- ఆర్థిక సహాయం చేయడమైనది, ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అవినాష్, జగదీష్, చంద్రశేఖర్, ఎస్సై మహాలక్ష్మి , వెంకట్రావు, నరసింహ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యవంతం



**ఆమదాలవలస, మే 24, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో నేషనల్ యోగా డే వారోత్సవాల్లో భాగంగా శనివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్ సూచించారు. యోగాను ప్రతి ఒక్కరు దిన చర్యగా మార్చుకోవాలని తెలియజేశారు. ప్రతిరోజు యోగా చేయడం వలన మానవునిలోని ఉన్న అనారోగ్య సమస్యలను ఎటువంటి ఖర్చులు లేకుండా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. యోగా చేయడం వలన వచ్చే ఉపయోగాలు గురించి ప్రభుత్వం ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు చేపడుతుందన్నారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆమె నేత్రాలు సజీవం



**శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్:** శ్యామ్ పాలెం గ్రామం (సానివాడ)కు చెందిన దొండపాటి . రేష్మ (21) మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించు కున్నారు (తండ్రి: పురుషోత్తందేవ్, తల్లి: పద్మావతి) దొండ పాటి రమేష్ రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు కి తెలియజేసారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత , పి.సుమతి ల ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

## ఆదర్శవంతమైన చిత్రం "శివాజ్ఞ"



**శ్రీకాకుళం , మే 24, మేజర్‌న్యూస్:** నగరంలోని, పాత బస్టాండ్ సమీపంలో ఉన్న మారుతి థియేటర్లో బ్రహ్మకుమారిస్ వారి ఆధ్వర్యంలో శివాజ్ఞ అనే ప్రేరణదాయకమైన చిత్రాన్ని ప్రదర్శించామని బ్రహ్మకుమారిస్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన, సంతోషకరమైన, ప్రశాంతమైన జీవితంతో, భగవంతుడిచ్చిన అన్ని వరప్రసాదాలను కలలను, గుణాలను, నైపుణ్యతలను, భక్తి ఉండే పరాకాష్ట స్థితి, త్యాగంలో ఉండే గొప్పతనం, నిశ్చయంతో పొందే విజయం, పరివర్తన ద్వారా వచ్చే ప్రగతి, జ్ఞాన సంపదతో, గుణ సంపదను ఎలా సంపాదించుకోవచ్చు అనే అంశాలను ఉద్దేశించి చిత్రాన్ని ప్రదర్శించటం జరిగిందన్నారు. జనులందరికీ ప్రేమిస్తూ మానవ మాత్రుల పేద ,ధనిక, ఆరోగ్య, అనారోగ్యం అన్ని వ్యవస్థల్లో ఉండే వారికి సమానంగా చూస్తూ, ఒకవైపు వైద్య వృత్తికి న్యాయం చేస్తూ, ఉచితంగా వైద్యము సేవలు చేస్తూ ,మరోవైపు పుస్తకాల వితరణ చేస్తూ, మరోవైపు ఎప్పుడు వచ్చిన సదా అందరి ఆకలని తీర్చే ఒక ఆదర్శమైనటువంటి ఆదినారాయణ అన్నయ్యగారు జీవిత చరిత్ర, భగవంతుని తోడులో పెట్టుకొని పొందిన విజయం యొక్క చరిత్రతో కూడిన ఈ శివాజ్ఞ చిత్రాన్ని చూడటానికి మహానందమన్నారు. అన్ని జిల్లాల ప్రజలు ఈ తెలుగు చిత్రాన్ని చూసి సంతోషాన్ని వెళ్లబుచ్చారని, శ్రీకాకుళంలో మారుతి థియేటర్లో ఈ చిత్రాన్ని ఓం శాంతి రిటైర్డ్ ఆర్మీ రమణ వేయటం ఆనందదాయకమన్నారు. మారుతీ చిత్రాలయ యాజమాన్య సోదరి సత్యవాణి ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఒక్కసారైనా చూసి తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మారుతీ చిత్రాలయ రామకృష్ణ, బ్రహ్మకుమారిస్, స్థానికులు, వీక్షకులు పాల్గొన్నారు.

# సెలవులకు ఊర్లు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలి: సీఐ అప్పారావు




**పార్వతీపురం, మే 24, మేజర్ న్యూస్ :** ప్రజలు సొంత కారణాలతోపనులతో తీర్థ యాత్రలకు, విహార యాత్రలకు, వేసవి సెలవులకు తమ తమ ఇళ్ళకు తాళం వేసి ఇతర ఊళ్లకు వెళుతుంటారు. అదేవిధంగా ఇళ్ళలో వృద్దులను, చిన్న పిల్లలను విడిచిపెట్టి వెళుతుంటారు. ఇలా వెళ్ళడం వలన, ఇదే అదునుగా చేసుకుని దొంగలు తాళం వేసి వున్న ఇళ్ళను, ఇంట్లో ఒంటరిగా వున్నా వృద్దులు, ఒంటరిగా దూరంగా వుండే గృహాలను గమనించి ఆ ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతుంటారు ప్రాణహాని కూడా కలుగజేస్తారని, వాటిని నివారించడానికి పాటించాల్సిన భద్రత చర్యలు గురించి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు సి సి ఎస్ ఇన్స్పెక్టర్ అప్పారావు సూచనలతో క్రైమ్ ఎస్సై సూర్యారావు వారి యొక్క సిబ్బందితో ప్రజలకి అవగాహన కల్పిస్తున్నారు. ఇదే తరహాలో నిన్నటి దినం విజయనగరం జిల్లా చీపురుపల్లి పీఎస్ పరిధిలో, చీపురుపల్లి పట్టణంలో నిన్నటి రాత్రి రాబరీ జరిగింది. చీపురుపల్లిలోని కరూర్ వైశ్య బ్యాంక్ పక్కన రైల్వే బ్రిడ్జి సమీపంలో ఉన్న ఒక గృహంలో కుటుంబ సభ్యులు సరస్వతి పుష్కరాలకు హాజరయ్యేందుకు ఇంట్లో ఇద్దరు వృద్ధ మహిళలు మాత్రమే ఉంచి వెళ్ళగా దీనిని అదునుగా చేసుకొని, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులుదోషులు, ఆ ఇంట్లోకి రాత్రి 1:00 నుండి 2:00 గంటల మధ్య ప్రవేశించి, ఇద్దరు మహిళలపై పదునైన ఆయుధాలతో దాడి చేసి వారికి తల, కుడి వైపున ఎముక విరిగిన గాయాలు చేసి సుమారు 20 తులాల బంగారు ఆభరణాలతో పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయబడింది. కావున ఇలాంటి తరహా ఘటనలు జరగకుండా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు సి సి ఎస్ సిఐ అప్పారావు జిల్లా ప్రజలు అహర్నిశలు కష్టపడి సంపాదించిన సొమ్ము, విలువైన వస్తువులు దొంగలు పాలు కాకుండా కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. అదేవిధంగా మహిళా పోలీస్లు అందరూ మీ మీ ప్రాంతంలలో తీర్ద యాత్రలకు, విహార యాత్రలకు, వేసవి సెలవులకు తమ తమ ఇళ్ళకు తాళం వేసి ముఖ్యంగా ఇంట్లో ఒంటరిగా వున్నా వృద్దులు, ఒంటరిగా దూరంగా వుండే గృహాలను గమనించి వారిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ వుంటే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100/112 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని అవగాహన కల్పించాలన్నారు.

దొంగతనాల నియంత్రణ కోసం ప్రజలకు సూచనలు : ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు లేదా పెళ్లి ముహూర్తాలు, విహార యాత్రలకు వెళ్లేవారు ఇళ్ళల్లో విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచి వెళ్లకూడదు.ఇంటి బయటవరండా అవకాశం బట్టి నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇళ్ళలో వృద్దులను, చిన్న పిల్లలను విడిచిపెట్టి వెళ్ళకూడదు, అత్యవసర పరిస్థితిలో వెళ్ళినట్లు ఐతే బాగా నమ్మకమున్న ఇరుగు పొరుగు వారినిబంధువులను గాని మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలి అపార్టుమెంట్లు, సముదాయాల భద్రతలో భాగంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు 24/7 సెక్యూరిటీ గార్డులతో రాత్రి సమయాల్లో గస్తీని ఏర్పాటు చేసుకోవాలి.వేసవి ఉక్కపోతను దృష్టిలో ఉంచుకుని ఇంటి బయట, మిద్దెలపై పడుకునే వారు. కింద ఆభరణాలు ఉంచి డాబాలపై పడుకోనే టప్పుడు తగు భద్రతా చర్యలు తీసుకోవాలి. ఇళ్లకు వేయడానికి నాసిరకం తాళాలు వాడకూడదు. తాళం వేసినట్లు కనపడకుండా కర్టెన్స్ వేయాలి. గేటు లోపలి భాగంలో లాక్ చేసి వెళ్లాలి. ఊళ్లకు, విహార యాత్రలకు వెళ్లే సమయంలో వాహనాలను పార్క్ చేసి పక్కాగా లాక్ చేసి తాళాలు వెంట తీసికెళ్లాలి... పూలకుండీల్లో, మ్యాట్స్ , మరియు చెప్పులు స్టాండులో పెట్టి వెళ్లకండి అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ వుంటే, తక్షణమే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100/112 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

## నిషిద్ధ మావోయిస్టుల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 24, మేజర్ న్యూస్:** నిషిద్ధ మావోయిస్టుల పట్ల పోలీసు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని పాలకొండ సబ్ డివి జనల్ పోలీస్ ఆఫీసర్ ఎం.రాంబాబు సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా కురుపాం పోలీస్ స్టేషన్ మరియు ఎల్విన్పేట సర్కిల్ ఆఫీస్ లను ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సిబ్బందికి క్రమ శిక్షణగా ఉండమని, ఏజెన్సీ పోలీస్ స్టేషన్లు అయినందున మావోయిస్ట్ ల విషయం లో తగు జాగ్రత్తలు వహించమని, ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలని అన్నారు.అనంతరం ఆయన కురుపాం పోలీస్ స్టేషన్, ఎల్విన్పేట సర్కిల్ ఆఫీస్ లో రికార్డ్లు అన్నీ తనిఖీ చేశారు. ఈయన వెంట ఎలివెన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. హరి, సబ్ ఇన్స్పెక్టర్లు బి శివప్రసాద్, నారాయణ రావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ సీట్లు పెంచాలి: సురేష్



**పార్వతీపురం, మే 24, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఐటిడిఏ పరిధి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ సీట్లు పెంచాలని ఈ విద్యాసంవత్సరం లో సీట్లు తక్కువ విద్యార్థులు ఎక్కువగా దరఖాస్తు పెట్టడంతో మిగిలిన విద్యార్థులకు సీట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు కనుక బాలురు బాలికలు విద్యార్థుల చదువు కొనుటకు ఇంటర్మీడియట్ విద్యా కళాశాలలు అదనంగా ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ సీట్లు పెంచాలని కోరుతున్నాము. విద్యార్థి సంఘం అధ్యక్షుడు పల్ల సురేష్ గిరిజన కోరుతున్నారు.

## గురుకులాల్లో విద్యనభ్యసించి ఉన్నత రంగాల్లో స్థిర పడండి
### ఐటీడిఏ పీఓ యస్వంత్ కుమార్రెడ్డి



**సీతంపేట, మే 24, మేజర్ న్యూస్:** 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కౌన్సెలింగ్ శనివారం బాలుర కళాశాలలో జరిగింది. ఈ కౌన్సిలింగ్ కు ముఖ్య అతిధి గా ఐటీడీఏ పీఓ సి యస్వంత్ కుమార్ రెడ్డి, డి డి అన్నాదొర హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ గురుకులాల్లో విద్యనభ్యసించి ఉన్నత రంగాల్లో స్థిర పడాలని బాల బాలికలకు హితవు పలికారు. గురుకుల కళాశాల బాలికలు, సీతంపేట కు ఎంపీసీ - 40 , బై పిసి- 40, హెచ్ ఈ సి -40, అకౌంట్ మరియు టాక్స్ -20 మొత్తం 140 సీట్లు కు గాను 507 మంది బాలికలు ధరఖాస్తు లు చేసుకోగా సుమారు 450 మంది బాలికలు హాజరైనారు. మొత్తం సెక్షన్ లకు 140 సీట్లు గాను పూర్తిగా నింపడం జరిగిందని ప్రిన్సిపాల్ సూర్య కుమారి తెలిపారు గురుకుల కళాశాల బాలురు, సీతంపేట కులి ఎంపీసీ - 40 , బై పి సి -40, హెచ్ ఈ సి -40, అకౌంట్ మరియు టాక్స్ -20, సి జి ఏ -30 మొత్తం 170 సీట్లు కు గాను 263 మంది బాలురు ధరఖాస్తు లు చేసుకోగా సుమారు 200 మంది బాలురు హాజరైనారు మొత్తం సెక్షన్ లకు 170 సీట్లు గాను 162 సీట్లు నింపడం జరిగిందని నోడల్ ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ తెలిపారు. వై స్ ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కంచి కామాక్షి అమ్మ సన్నిధిలో స్వర్ణ శ్రీచక్రంనకు ప్రత్యేక పూజలు



**పార్వతీపురం, మే 24, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణంలోస్థానిక దుర్గ చెట్టు ప్రాంగణంలోఈనెల 5.వ.తేదీన జరగనున్న శ్రీవిద్య సర్వమంగళ దేవి పీఠం పునః ప్రతిష్ట మహాకుంభా భిషేక కార్యక్రమం లో భాగంగా అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సమయంలో బంగారం శ్రీచక్ర యంత్రం స్థాపన కార్యక్రమం చేస్తున్నందువలన కంచి క్షేత్రంలో శ్రీ కామాక్షి పరదేవత సన్నిధిలో స్వర్ణ శ్రీచక్ర యంత్రంను శ్రీ కామాక్షి అమ్మవారి పాదముల చెంత ఉంచి అభిషేకం అర్చన చేయడం జరిగింది.అనంతరంతిరుపతి లో ఉన్నకంచి కామకోటి పీఠాధిపతిజగద్గురు శంకరాచార్య శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వేదోక్త పూర్వక ఆశీర్వధి స్తూస్వర్ణ శ్రీచక్ర యంత్రమునుస్వామి వారు స్వయంగా అర్చన చేసి స్వామి వారి దివ్య అమృత హస్తములతో అందుకోవడం జరిగింది అని సర్వమంగళ పీఠం వ్యవస్థా పకులు బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసు శర్మ తెలిపారు

## ఎన్.సి.డి & ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ జగన్మోహన్



**పార్వతీపురం, మే24, మేజర్ న్యూస్ :** ఎన్సీడి & ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ టి. జగన్మోహనరావు నియామకంకు సంబంధించి ఉత్తర్వులు వెలువడ్డాయి. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు శుక్రవారం సాయంత్రం ఆయనకు ఉత్తర్వులను అందజేశారు. కమీషనర్, ఆరోగ్య & కుటుంబ సంక్షేమశాఖ మరియు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం నుండి పొరుగు సేవల ప్రాతిపదికన డాక్టర్ జగన్మోహన్ రావును ఎన్సీడీ & ఆర్బీఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. గతంలో డిఐఓ, డిఎంఓ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఇంచార్జిగాను మరియు పలు ఆరోగ్య కార్యక్రమాలకు ప్రోగ్రాం అధికారిగా జగన్మోహన్ రావు జిల్లాలో పనిచేశారు. జీవనశైలి వ్యాధుల నియంత్రణ,స్కూల్, అంగన్వాడీ పిల్లల మెరుగైన ఆరోగ్యానికి కృషి చేయాలని డిఎం & హెచ్ఓ ఆయనకు సూచించారు.

## ఎండియు నిర్వాహకులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**గరుగుబిల్లి, మే 24,మేజర్ న్యూస్:** ఎండియు నిర్వాహకులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశా రు.ఈమేరకు శనివారం ఎండియు నిర్వాహకులు ప్రభుత్వ తీరుకు నిరసన తెలియజేస్తూ మండల తహశీల్దార్ పి బాలకు పలు డిమాం డ్లతో కూడిన వినతి పత్రమును ఎండియు నిర్వాహకులు బోను దిలీప్ కుమార్, శంకర్రావు, బాల, సాయికుమార్, రమేష్, తదితరులు అందజేశారు. ఎండియు ఆపరేట ర్లను ప్రభుత్వం రద్దు చేయడంతో వేలాది కుటుంబాలు జీవనోపాధి లేక రోడ్డున పడ్డాయని ,వారికి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. గత రెండున్నర ఏళ్లుగా తమకు చెల్లించాల్సిన అంగ న్వాడి ,మిడ్ డే మీల్స్ బకాయిలను వెంటనే రిలీజ్ చేయాలని తహసి ల్దార్ కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.గత నెలలో తమ వ్యక్తి గత ఖాతాల ద్వారా చెల్లించిన ఇన్సూరెన్స్ పైకమును తిరిగి తమకు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2027 జనవరి వరకు అగ్రిమెంట్ ఉన్న తమ వాహనాలకు ,ప్రభు త్వమే బ్యాంకు లావాదేవీల బాధ్య తలు వహించి ,క్లియరెన్స్ ఇప్పించ వాలని పేర్కొన్నారు.విజయవాడ వరదలు సమయంలో ఉపయో గించిన వావహనాలకు సంబంధించి డబ్బులను తక్షణమే మంజూరు చేయాలని ,తమకు రెండేళ్ళ కాల పరిమితి ఉన్నప్పటికీ ,మధ్యంత రంగా తమను తొలగిస్తున్న నేపథ్యం లో ప్రభుత్వమే తమకు ఉపాధి అవ కాశాలు కల్పించాలని వారు అంద జేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.